TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 224 మంగళవారం, జూన్ 30, 2026 పేజీలు :8 వెల.1/-




# మంగళవారం రైతు భరోసా పంపిణీ

## పాల్గోననున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సు హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరగనుంది. తొలుత మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించాలని ప్రభుత్వం భావించినప్పటికీ వర్షాల కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

30వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుంది. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు, రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొంటారు.

# బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం

- లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బీఆర్ఎస్
- మాధవ సేవ - మానవ సేవే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రాన్ని మేము నెంబర్ వన్ గా నిలబెడతాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఆర్ఎస్ పాలకులు ఆర్థిక, సామాజిక దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలను తమ కుటుంబం కోసం తమ నలుగురి కోసం అన్నట్లుగా పదేళ్ల చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సంపదను నలుగురు కుటుంబ సభ్యులు దోచుకొని ఆ డబ్బుతో నాలుగు చానళ్ల పత్రికలు సోషల్ మీడియా ద్వారా అబద్దాలు పోగేసి ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి సతీసమేతంగా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ట మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం? మాధవ సేవ మానవ సేవ అనే మన సంస్కృతి విలువలతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలు తీర్చడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిలబెట్టగలమని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇదే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.?బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ఉప ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆనాటి ప్రభుత్వంలో ఒకరిద్దరు వ్యక్తులు రాష్ట్ర వనరులన్నింటినీ కొల్లగొట్టి, దోపిడీ చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి, కేవలం నలుగురి సంక్షేమం, అభివృద్ధి కోసమే ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని విమర్శించారు.?ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే.. ఆ నిధులన్నింటినీ కరిగించి మరో 8 లక్షల కోట్ల రూపాయల అప్పులను మిగిల్చారని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు.?ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిరుపేదల, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నాలుగు పాయింట్ ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం 22,500 కోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.?రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ?మార్కెట్‌లో కిలో రూ. 50–55 ధర ఉన్నప్పటికీ, పేద కుటుంబాల్లో ఏ ఒక్కరూ కూడా నాణ్యమైన ఆహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి వ్యక్తికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ?పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో గ్రామాల్లో 90% కుటుంబాల కరెంట్ బిల్లు ప్రభుత్వమే ప్రతి నెల బిల్లులు చెల్లిస్తోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల పంప్ సెట్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని అన్నారు. దీనికోసం సంవత్సరానికి రూ. 14,000 కోట్లను ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లిస్తోందన్నారు. ?రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. ?మహిళలు తీసుకునే టికెట్లకు సంబంధించిన నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ఇప్పటివరకు దాదాపు 10,600 కోట్ల రూపాయలను ఈ పథకం కింద ఆర్టీసీకి ఆర్థిక శాఖ చెల్లించడం జరిగిందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో కర్ణాటక ఓటర్లు

**సెడం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు**

**కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.**

**సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?**

**వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.

వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు.

కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటీ?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు. అలాంటప్పుడు 14 వందల

## ప్ర రా బి నేటిమాట..

నది ప్రవాహం లాంటిదే జీవితం. ఎక్కడ యే మలుపు తిరుగుతుందో ఎవరికీ తెలియదు. ప్రవాహం తో పాటు సాగిపోవడమే ధర్మం

జీవితం లో పేరు సంపాదించు. డబ్బు కాదు. ఎందుకంటే డబ్బు నిన్ను కొంతకాలమే గుర్తుంచుతుంది. మంచితనం నిన్ను శాశ్వతంగా గుర్తుంచుతుంది

\- ప్రమీల రాణి బి


# రాష్ట్రాలపై భారం తగ్గిస్తేనే 'వికసిత్ గ్రామాలు – 2047' సాధ్యం: మంత్రి సీతక్క



న్యూఢిల్లీ, జూన్ 29: వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలను కేంద్రానికి మంత్రి సీతక్క తెలియజేశారు. ఈరోజు(సోమవారం) ఢిల్లీలో జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సుకు సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణాభివృద్ధి పథకాల అమలును జాతీయ సదస్సులో కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా లేక ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టాలా అనే దానిపై ఆలోచన చేస్తామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం పెడితే కేంద్రం నిధులు ఇవ్వదని..100శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై పడుతోందని వివరించారు. ఎః ఉ ఖీంఓ ఉపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రాలపై భారం తగ్గిస్తేనే 'వికసిత్ గ్రామాలు?2047' లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు.ఎంజీఎన్ఆర్ ఈజీఎస్‌లో పాత 100 శాతం వేతనాల విధానమే కొనసాగించాలని సీతక్క కోరారు. మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త విధానం వల్ల రాష్ట్రాలపై భారీగా ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. 100 రోజుల ఉపాధి కల్పనలో తెలంగాణ.. దేశంలో రెండో స్థానంలో ఉందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో పీఎం ఆవాస్ గృహాల కేటాయింపులు లేవని.. ఇప్పుడు వెంటనే ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంద న్నారు. తెలంగాణ నుంచి పన్నుల వాటా తీసుకుంటున్నప్పుడు కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని తెలిపారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులే ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని వివరించారు.కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అటవీ క్లియరెన్స్‌పై వినతిపత్రం అందజేసినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతోందన్నారు. తరచూ అధికారుల బదిలీలతో నివేదికల సమర్పణలో ఆలస్యం జరిగిందని అన్నారు. జల్ సంచార్ విభాగంలో తెలంగాణకు 13 జాతీయ అవార్డులు వచ్చాయని.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# సీషెల్స్ స్వాతంత్ర్య వేడుకల్లో భారత సైనిక దళాల కవాతు.. లేచి నిలబడిన ప్రధాని మోదీ

విక్టోరియా: భారత్–సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నేడు (సోమవారం) భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది.



సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్–సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది.మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి ఆదివారం నాడు అందజేశారు.

# సంపాదకీయం

మంగళవారం, జూన్ 30, 2026

## ఆర్థిక నేరాలకు అంతం ఎప్పుడు

దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షల మంది సైబర్? నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుతుంటే, హైదరాబాద్? కమిషనరేట్? పరిధిలోనే 30వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. రోజూ సగటున రూ.కోటి నేరగాళ్ల పరం అవుతుండటమే కాదు. ఆ సొమ్ము సరిహద్దులు దాటిపోతుండటం దేశ ఆర్థిక భద్రతకు సవాలుగా నిలుస్తోంది. ఈ డబ్బులు డ్రగ్స్? అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి కార్యకలాపాలకు ఇంధనంగా మారుతుండటం జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. మరోవైపు ఈ అధిక క్రైమ్?రేట్?లో చాలా మంది చదువుకున్న యువకులే సైబర్? నేరాల బారినపడుతున్నారు. ఎంత అవగాహన కల్పించనప్పటికీ ఇంకా సైబర్? నేరాల బారినపడుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు సుమారు 2400 మంది 1930 నంబరును సంప్రదిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి డీజీపీ సీవీ ఆనంద్? ఇటీవల రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఎస్?హెచ్?ఓలతో వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు.రోజుకు సగటున 108 ఆర్థిక నేరాలు నమోదవుతున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024 గణాంకాలు చెబుతున్నాయి.దేశవ్యాప్తంగా నమోదవుతున్న వాటిలో 18 శాతం తెలంగాణలోనే నమోదవుతున్నట్లు ఈ నివేదికలో తేలింది.మిగిలిన రాష్ట్రాల కంటే తెలంగాణలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్న కారణంగా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు ఎక్కువగా ఉండటం దీనికి ఓ కారణంగా చెప్పవచ్చని ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ రాచమల్ల బీబీసీతో చెప్పారు.ప్రజల్లో ఉన్న 'ఆశ'ను నేరగాళ్లు క్యాష్ చేసుకుంటూ.. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.ఇందులో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో అత్యధికంగా 39,127 ఆర్థిక నేరాలు రికార్డ్ అయ్యాయి.తెలంగాణలో అత్యధికంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్లలోనే ఎక్కువగా ఆర్థిక నేరాలు రిపోర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు పోలీసులు."మోసపోయిన మొత్తం రూ.2 కోట్లకు పైబడి ఉంటేనే ఆర్థిక నేరాల విభాగం వద్ద రిపోర్ట్ అవుతున్నాయి. సైబరాబాద్లో రూ.3 కోట్లకు పైబడిన కేసులు రిపోర్ట్ అవుతుంటాయి. అంతకన్నా తక్కువ మొత్తంలో ఉంటే, అలాంటి నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు రిఫర్ చేస్తున్నాం" అని మనోహర్ చెప్పారు.ప్రజల్లో పెట్టుబడుల నుంచి రాబడిపై అత్యాశ పెరిగిపోయి ఈ తరహా మోసాలకు అవకాశం ఏర్పడుతోందని ఆయన చెప్పారు.హైదరాబాద్ పరిధిలో రూ.75 లక్షలకు మించిన మోసాల్లో ఆర్థిక నేరాల విభాగం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారుఆర్థిక నేరాల్లో ఎక్కువగా ఫోర్జరీ, చీటింగ్, ఫ్రాడ్ కేసులే రిపోర్ట్ అవుతున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతోంది."మా వద్దకు వస్తున్న చాలా కేసుల్లో.. ముందుగా బాధితులు కొంతమొత్తం పెట్టుబడి పెడుతున్నారు. దానిపై ఎంతో కొంత లాభం గడిస్తున్నారు. తర్వాత ఇంకొంత పెట్టుబడి పెడుతున్నారు. దానికీ లాభం వస్తోంది.మోసగాళ్లు అలా వారిని నమ్మించిన తర్వాత ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టమని చెబుతున్నారు. పెట్టిన వెంటనే నిందితులు బోర్డు తిప్పేయడం లేదా డబ్బుతో ఉడాయించడం జరుగుతోంది. అప్పుడు మోసపోయామని బాధితులు గ్రహిస్తున్నారు.పెట్టుబడికి తగ్గట్టుగా కాకుండా ఎక్కువగా లాభాలు ఇస్తున్నారంటేనే అనుమానించి, డబ్బులు పెట్టకపోతే మోసపోకుండా ఉండేందుకు వీలుంటుంది" అని ఒక పోలీసు అధికారి చెప్పారు.దేశవ్యాప్తంగా నమోదైన ఆర్థిక నేరాల్లో 1,92,382 నేరాలు ఈ మూడు కేటగిరీల్లోనే ఉన్నాయి. తెలంగాణ విషయానికి వస్తే 38,312 నేరాలు ఈ కేటగిరీలోనే నమోదయ్యాయి.ఇందులో రియల్ ఎస్టేట్ మోసాలు ఎక్కువగా రిపోర్ట్ అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో ముందుగానే డబ్బులు కట్టించుకుని, తిరిగి సమయానికి ఫ్లాట్లు అప్పగించకపోవడంతో బాధితులు తాము మోసపోయామని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు"ఆర్థిక, సైబర్ నేరాల విషయంలో అవగాహన బాగా పెరిగింది. కేసుల నమోదుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటవుతున్నాయి. దానివల్ల ప్రజలు కూడా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తున్నారు" అని చెప్పారు అనిల్ రాచమల్ల.ఆర్థిక నేరాల్లో ఛార్జి షీట్ రేటు మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. 2024లో ఛార్జి షీటు రేటు 39.8 శాతంగా ఉంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా ఛార్జి షీటు రేటు 53.3 శాతంగా ఉంది."ఈ కేసుల విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. వందల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు పరిశీలించాల్సి ఉంటుంది. దర్యాప్తు విషయంలో ఆర్థికంగా అనేక విషయాలను జల్లెడ పట్టాలి. బాధితులు కూడా ఒక్కరు కాకుండా ఒకే కేసులో ఎక్కువ మంది ఉంటారు. దానివల్ల ఛార్జి షీటు విషయంలో ఆలస్యమవుతోంది"అని ఓ పోలీసు అధికారి అన్నారు. : ఇళ్లలో పని మనుషులుగాచేరినేరాలకుపాల్పడుతున్న కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వారి వివరాలన్నీ సేకరించి భద్రపరచాలని డీజీపీ సీవీ ఆనంద్? పోలీసులను ఆదేశించారు. సీఐడీ విభాగం బలోపేతం, భవిష్యత్? కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే అక్టోబరులో మహిళా పోలీసు కాన్ఫరెన్స్?, నవంబరులో పోలీస్? రీట్రీట్? నిర్వహించాలని నిర్ణయించారు. శాంతిభద్రతలు, క్షేత్రస్థాయి విధుల్లో మహిళా పోలీసులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు.

**- ఎడిటర్**

## చంచల్గూడ నుంచి సంతోష్నగర్ వరకు స్టీల్ బ్రిడ్జి

హైదరాబాద్, జూన్ 29, (న్యూస్ పల్స్)హైదరాబాద్ నగరవాసులకు గుడ్న్యూస్. పాతబస్తీ పరిధిలోని చంచల్గూడ నుంచి సంతోష్నగర్ వరకు జీహెచ్ఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్టీల్ బ్రిడ్జి పనులన్నీ దాదాపుగా పూర్తయ్యాయి. రూ.620 కోట్ల అంచనా వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున 85 పిల్లర్లతో ఈ వంతెనను నిర్మించారు. ఈ మార్గంలో ప్రధాన పనులైన బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం పూర్తి కాగా.. మరో నెల రోజుల్లో దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి బల్దియా వేగంగా అడుగులు వేస్తోంది. గతంలో భూసేకరణ, కరోనా లాక్డౌన్, నిధుల కొరత వల్ల ఈ ప్రాజెక్టు ఆలస్యమైనప్పటికీ.. ప్రస్తుతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది.హైదరాబాద్ నగర ప్రజలకు, ముఖ్యంగా పాతబస్తీ పరిధిలోని సంతోష్నగర్, చంచల్గూడ, సైదాబాద్ పరిసర ప్రాంతాల వాహనదారులకు త్వరలోనే ట్రాఫిక్ కష్టాల నుంచి శాశ్వత విముక్తి లభించనుంది. చంచల్గూడ జైలు జంక్షన్ నుంచి సంతోష్నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రతిష్టాత్మక సంతోష్నగర్ స్టీల్ బ్రిడ్జి పనులన్నీ దాదాపుగా ముగింపు దశకు చేరుకున్నాయి. మరో నెల రోజుల్లోనే ఈ వంతెనపై వాహనాలు రయ్యిరయ్యిన దూసుకెళ్లనున్నాయని జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన మిగిలిన చిన్నపాటి అనుబంధ పనులను బల్దియా ఇంజినీరింగ్ విభాగం యుద్ధప్రతిపాదికన చకచకా పూర్తిచేస్తోంది.ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన పనులైన బ్రిడ్జిపై బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణాన్ని అధికారులు విజయవంతంగా పూర్తిచేయించారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ సహదేవ్ రత్నాకర్ శుక్రవారం మాట్లాడుతూ.. వంతెనకు సంబంధించిన సివిల్, రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయని కేవలం చిన్నపాటి తుది మెరుగులు మాత్రమే మిగిలున్నాయని స్పష్టం చేశారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం కింద రూ.620 కోట్ల భారీ వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున ఈ భారీ స్టీల్ వంతెనను నిర్మిస్తున్నారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సంతోష్ నగర్ నుంచి చంచల్గూడ ప్రయాణం కేవలం ఐదు నిమిషాల్లోనే ముగిసిపోతుంది. మొత్తం 85 పిల్లర్లపై ఈ అధునాతన స్టీల్ వంతెనను డిజైన్ చేశారు. ప్రస్తుతం బ్రిడ్జి పైన, కింద నిర్మించాల్సిన ర్యాంప్ పనులు, రక్షణ గోడ నిర్మాణం, జాయింట్ల విస్తరణ పనులతో పాటు బ్రిడ్జి కింద కాలిబాట గోడల నిర్మాణ పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని సైతం నెల రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన వివరించారు.సంతోష్నగర్, సైదాబాద్, ఐఎస్ సదన్ క్రాస్ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే అంకురార్పణ జరిగింది. అయితే, ప్రారంభమైన తర్వాత ఈ ప్రాజెక్టు అనేక ఆటంకాలను ఎదుర్కొని తీవ్రంగా ఆలస్యమైంది. దీనికి ప్రధాన కారణం పాతబస్తీలోని అత్యంత రద్దీ ప్రాంతాల గుండా ఈ బ్రిడ్జి వెళ్తుండటంతో..

భూసేకరణ ప్రక్రియ జీహెచ్ఎంసీకి కత్తిమీద సాములా మారింది. వందలాది ప్రైవేటు ఆస్తులు, దుకాణాల యజమానులతో సంప్రదింపులు జరిపి వారికి పరిహారం చెల్లించి భూములు సేకరించడానికి దాదాపు రెండేళ్లకు పైగా సమయం పట్టింది.దీనికి తోడు కరోనా మహమ్మారి, లాక్డౌన్ల కారణంగా పనులు పూర్తిగా స్తంభించిపోయాయి. వలస కార్మికులు వారి స్వగ్రామాలకు తరలిపోవడం, స్టీల్ ముడిసరుకు కొరత ఏర్పడటం, మార్కెట్లో ఉక్కు ధరలు విపరీతంగా పెరగడంతో కాంట్రాక్ట్ సంస్థలు పనులను నత్తనడకన సాగించాయి. ఆ తదుపరి కాలంలో జీహెచ్ఎంసీలో ఏర్పడిన నిధుల కొరత, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, భూగర్భ డ్రైనేజీ మరియు తాగునీటి పైప్లైన్ల తరలింపు వంటి సాంకేతిక సమస్యల వల్ల కూడా ఈ బ్రిడ్జి ఏళ్ల తరబడి పెండింగ్లో పడింది. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు విడుదల చేయడంతో ఎట్టకేలకు ఆరు సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ వంతెన ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది.

## పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు లావాదేవీలు

మహబూబ్ నగర్:- డిజిటల్ చెల్లింపులు లావాదేవీల విషయంలో వినియోగదారుల ప్రాధాన్యత అమాంతం పెరుగుతున్నట్టు ఎన్ బీఎస్ఎల్ బీమ్ పేమెంట్స్ యాప్ గత ఏడాది నమోదు చేసిన వృద్ధిని బట్టి అర్థమవుతుందని ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ లలిత నటరాజ్ తెలిపారు.

తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ సాధించిన బలమైన వృద్ధి, డిజిటల్ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో మరింతగా భాగమవుతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ముఖ్యంగా, కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్లెట్లు మరియు క్విక్ కామర్స్ వంటి విభాగాల్లో జరుగుతున్న లావాదేవీలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా ఉండటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది సాధారణ రోజువారీ ఖర్చుల కోసం డిజిటల్ చెల్లింపుల వైపు వినియోగదారులు మరింతగా మొగ్గు చూపుతున్నారని సూచిస్తోంది. వినియోగదారులు మరింత సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాలను స్వీకరిస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరికీ సులభమైన, నిరంతరాయమైన మరియు అందుబాటులో ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై మేము దృష్టి సారిస్తున్నాము" అని తెలిపారు.

జూన్ 2025 నుండి మే 2026 వరకు ఈ యాప్లో జరిగిన లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగిందని, యాప్లో నెలవారీ లావాదేవీల సంఖ్య జూన్ 2025లో 7.964 కోట్ల (79.64 మిలియన్లు) నుండి మే 2026 నాటికి 24.4 కోట్ల (244 మిలియన్లు) లావాదేవీలకు పెరిగిందన్నారు. మే 2026లో ఈ వేదిక ద్వారా మొత్తం రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపుల కోసం డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు.

తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ వృద్ధి దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోందన్నారు. జూన్ 2025 నుండి మే 2026 వరకు లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. మే 2026లో రాష్ట్రంలో ఈ వేదికపై జరిగిన వ్యాపారుల (మర్చంట్) లావాదేవీలలో కిరాణా సరుకుల విభాగం 23.9 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఫుడ్ అవుట్లెట్లు 18.1 శాతం మరియు క్విక్ కామర్స్ 11.6 శాతం వాటా సాధించాయన్నారు. ఇతర ముఖ్యమైన విభాగాల్లో డెయిరీ మరియు బేకరీలు (3.2శాతం), ఇంధన కేంద్రాలు (2.8 శాతం ), ఈ-కామర్స్ (2.2 శాతం ), మరియు ప్రభుత్వ సేవలు (2.0 శాతం) ఉన్నాయని, ఇవి రోజువారీ ఖర్చుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యం మరింత పెరుగుతున్నదాన్ని సూచిస్తున్నాయన్నారు. అలాగే, రాష్ట్రంలో యూపీఐ లైట్ మరియు రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ వంటి వినూత్న చెల్లింపు సౌకర్యాల వినియోగం కూడా పెరుగుతోందని, ఇది వినియోగదారులు మరింత సులభమైన, నిరంతరాయమైన మరియు క్రెడిట్ ఆధారిత చెల్లింపు ఎంపికలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తోందన్నారు.

## అద్దెకు బాయ్ఫ్రెండ్.. లైంగిక సేవల పేరుతో వీడియోలు..

హైదరాబాద్, జూన్ 29, (న్యూస్ పల్స్)సోషల్ మీడియాలో వ్యూస్, లైకుల కోసం కొందరు ఇన్ఫ్లూయెన్సర్లు విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. అర్ధరాత్రి మద్యం దొరికే ప్రదేశాలు, అశ్లీల వెబ్సైట్లు, వ్యభిచార కేంద్రాలంటూ అసభ్యకర వీడియోలను పోస్టు చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా అడ్డదారులు తొక్కుతున్న వారిలో డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సమాజంలో చిచ్చుపెట్టేలా, నేరాలను ప్రోత్సహించేలా పోస్టులు పెట్టే వారిపై పోలీసులు సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా పెట్టారు. ఈ ఏడాది నాలుగు కమిషనరేట్లలో కలిపి ఇప్పటివరకు సుమోటోగా 456 కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ల పేరుతో కొందరు చేస్తున్న చేష్టలు పరాకాష్టకు చేరుతున్నాయి. ఇన్స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోలకు వ్యూస్, లైకులు సాధించడమే లక్ష్యంగా నైతిక విలువలను పూర్తిగా గాలికి వదిలేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి వేళల్లో మద్యం దొరికే రహస్య ప్రదేశాలు, ఆన్లైన్లోని అశ్లీల వీడియోల వెబ్సైట్ల వివరాలు, నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ మహిళలతో మాట్లాడుతున్న వీడియోలను చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్నారు. కేవలం ఫాలోవర్లను పెంచుకోవడానికి సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే కనీస విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. నగరానికి చెందిన ఓ యువకుడు ఇంజినీరింగ్ పూర్తిచేసి మంచి ఉద్యోగ ప్రయత్నాలు చేయాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవ్వడానికి అడ్డదారులు తొక్కాడు. 'అద్దెకు బాయ్ఫ్రెండ్.. లైంగిక సేవలు' అంటూ సమాజం తలదించుకునేలా వీడియోలు రూపొందించాడు. కొద్ది రోజుల్లోనే వీటికి వ్యూస్, లైకులు విపరీతంగా వచ్చాయి. అయితే ఈ వ్యవహారాన్ని గమనించిన పోలీసులు.. సదరు వీడియోలు వ్యభిచారాన్ని, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించేలా ఉన్నాయని నిర్ధారించి, పలు కఠిన సెక్షన్ల కింద ఆ యువకుడి ఛానల్పై కేసు నమోదు చేశారు.మరో ఘటనలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ కుర్రాడు డిగ్రీ పూర్తయ్యాక పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్కు వచ్చాడు. అమీర్పేటలోని ఒక రూమ్లో ఉంటూ.. అర్ధరాత్రి వేళల్లో స్నేహితులతో కలిసి తిరుగుతూ సరదాగా వీడియోలు చేయడం ప్రారంభించాడు. వీటికి ఆదరణ పెరగడంతో మరింత వేగంగా పాపులర్ అవ్వాలనే దురాశతో అడ్డదారి తొక్కాడు. నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ నిరాధారమైన వీడియోలను చిత్రీకరించి పోస్టు చేయడంతో చివరకు పోలీసుల నిఘాకు దొరికిపోయాడు.అసభ్య పోస్టులు, కామెంట్లతో కూడిన వీడియోలు పెడుతూ పోలీసులకు చిక్కుతున్న వారిలో అత్యధికులు డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులైన విద్యార్థులే కావటం గమనార్హం. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు వీరంతా తల దించుకుంటున్నారు. మంచి సమాచారం అందించే వీడియోలు చేస్తే జనాలు చూడటం లేదని, ఇలాంటి వివాదాస్పద వీడియోలు చేస్తేనే లైక్స్ ఎక్కువగా వచ్చి వేగంగా పాపులర్ అవుతామనే ఉద్దేశంతోనే ఈ తప్పులు చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరిస్తున్నారు.ఈ తరహా అసాంఘిక, అసభ్యకర పోస్టుల ద్వారా సమాజంలో భిన్న వర్గాల మధ్య చిచ్చుపెట్టే వారిపై పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఇందుకోసం సైబర్ పెట్రోలింగ్ను విస్తృతం చేస్తూ.. బాధితుల ఫిర్యాదులతో సంబంధం లేకుండా పోలీసులే సుమోటోగా కేసులు నమోదు చేస్తున్నారు. నేరం తీవ్రతను బట్టి కఠినమైన ఐటీ యాక్ట్, ఇతర క్రిమినల్ సెక్షన్లను జోడిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు హైదరాబాద్ పరిధిలోని నాలుగు పోలీస్ కమిషనరేట్లలో కలిపి మొత్తం 456 కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

## గుర్రంగూడ ఫారెస్ట్ లో కేబీఆర్ తరహా ఎకో పార్కు..

హైదరాబాద్, జూన్ 29, (న్యూస్ పల్స్)హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్లో బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు తరహాలో అధునాతన ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ పనులు ప్రారంభించింది. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్న అటవీ భూమిలో 142 ఎకరాల విస్తీర్ణంలో రూ.15 కోట్ల వ్యయంతో ఈ పార్కును నిర్మిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబరు లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్లు, వాక్వేలు, ధ్యానమందిరాలతో పాటు సందర్శకుల రద్దీ నియంత్రణకు ఐదు ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయనున్నారు.హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్లో అత్యాధునిక హంగులతో సరికొత్త ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ ముమ్మర కార్యాచరణ ప్రారంభించింది. బంజారాహిల్స్లోని కేబీఆర్ పార్కును తలపించేలా.. అన్ని రకాల అధునాతన సౌకర్యాలతో ఈ పార్కును రూపొందించనున్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన చేశారు. అనంతరం అటవీశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదిత నివేదికను ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపించారు.

## మన వరంగల్ వాసీ ..మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ ఛీఫ్..

వరంగల్, జూన్ 29, (న్యూస్ పల్స్):దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళ్లు, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్కు ఉంది. గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో ఆయన చేసిన కౌంటర్-ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్గా, టెక్-సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్ డైరెక్టర్గా, అదనపు డైరెక్టర్గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్-సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం ముగిసిన తరుణంలో కేంద్రం ఆయనకు దేశ నిఘా పగ్గాలను అప్పగించింది. మహేష్ దీక్షిత్ కెరీర్లో జమ్మూ కశ్మీర్లో చేసిన సేవలే కీలకంగా మారాయి. కశ్మీర్ లోయలో ఉగ్రవాదం, సరిహద్దు దాటి వచ్చే చొరబాట్లు, లోకల్ స్లీపర్ సెల్స్ నెట్వర్క్ ఉధృతంగా ఉన్న సమయంలో ఆయన అక్కడ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. టెర్రర్ ఫండింగ్ మూలాలను దెబ్బతీయడం, సరిహద్దు అవతలి నుంచి వచ్చే కోడెడ్ మెసేజ్లను డీకోడ్ చేయడం ద్వారా ఎన్నో భారీ ఉగ్రదాడులను ముందే భగ్నం చేయడంలో ఆయనది కీలక పాత్ర. ఆయన కాశ్మీర్లో ఉన్నప్పుడు సృష్టించిన హ్యూమన్ ఇంటెలిజెన్స్ నెట్వర్క్ నేటికీ నిఘా వర్గాలలో ఒక కేస్ స్టడీగా చెబుతుంటారు. లోకల్ ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించడంలో, టెక్నాలజీ ఆధారిత సర్వైలెన్స్ను సమన్వయం చేయడంలో మాస్టర్మైండ్గా నిలిచారు. కాశ్మీర్ ఆపరేషన్లలో చూపిన ఈ అసాధారణ ప్రతిభే ఆయనను ఢిల్లీలోని నార్త్ బ్లాక్ పెద్దలకు అత్యంత నమ్మకస్తుడైన ఆఫీసర్గా మార్చింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అంతర్గత నిఘా గ్రిడ్ను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారు. భారతదేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది దేశ అంతర్గత భద్రతను కాపాడే అత్యున్నత రహస్య నిఘా సంస్థ. విదేశీ నిఘా కోసం రా పనిచేస్తుంటే, దేశ సరిహద్దుల లోపల జరిగే విద్రోహ చర్యలు, తీవ్రవాదం, నక్సలిజం, అంతర్గత కల్లోలాలను అణచివేయడానికి ఐబీ శ్రమిస్తుంది. అటువంటి సంస్థకు డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టడం అంటే ముళ్ల కిరీటాన్ని ధరించడమే. ప్రస్తుత డిజిటల్ యుగంలో నూతన ఐబీ చీఫ్ మహేష్ దీక్షిత్ ముందు చాంతాడంత సవాళ్లు ఉన్నాయి. సైబర్ వార్ఫేర్, డిజిటల్ దాడులు, ప్రభుత్వ డేటా హ్యాకింగ్ ప్రయత్నాలు, డీప్ఫేక్, సోషల్ మీడియా ప్రాపగాండాకు బ్రేక్ వేయడం. దేశంలోని ప్రధాన నగరాల్లోని స్లీపర్ సెల్స్ కదలికలపై డేగకన్ను వేసి ఉంచడం ఇవన్నీ నియంత్రించడం ఆయన ముందు ఉన్న సవాళ్లు. రాబోయే రోజుల్లో దేశీయంగా, అంతర్జాతీయంగా ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక డైనమిక్, యాక్షన్-ఓరియెంటెడ్ ఆఫీసర్ అవసరమని భావించే మహేష్ దీక్షిత్ను ఎంపిక చేశారు. ప్రస్తుతం పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతల వల్ల దేశంలో అంతర్గత శాంతిభద్రతలు అత్యంత ముఖ్యం. ఏ చిన్న ఇంటెలిజెన్స్ వైఫల్యం జరిగినా అది దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తుంది. అందుకే, దేశంలోని ప్రతి అంగుళంపై అవగాహన ఉన్న, ముఖ్యంగా కాశ్మీర్ వంటి కఠిన ప్రాంతాల్లో ఉగ్రవాద నెట్వర్క్ను కూకటివేళ్లతో పాతరేసిన అనుభవం ఉన్న దీక్షిత్ అయితేనే ఈ పదవికి నూటికి నూరుపాళ్లు న్యాయం చేయగలరని కేంద్రం గట్టిగా విశ్వసించింది.

### లోక్ భవన్ ను ముట్టించిన ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నేతలు లోక్ భవన్ ముట్టడించారు. ఎన్టీయే ను రద్దు చేయాలి. నీట్ పరీక్ష రద్దు చేసి రాష్ట్రాలే పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలి అని డిమాండ్ చేసారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలనీ డిమాండ్ చేసారు. పోలీసులు ఎస్ ఎఫ్ ఐ నేతలను అరెస్ట్ చేసి పంజాగుట్ట పీ ఎస్ కు తరలించారు.

# కాబోయే మొగుడిది బట్టతల.. అందుకే చంపేశా

పూణె, జూన్ 29, (న్యూస్ పల్స్) పూణే వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు తీవ్రత నేపథ్యంలో పోలీసులు సీన్ రిక్రియేషన్ చేశారు. ఫలితంగా దారుణమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు ఆ విషయాలను చెబుతున్నప్పుడు ఆందోళన వ్యక్తం చేశారంటే.. ఈ ప్లాన్ అమలు చేయడానికి సియా, కేతన్ ఎంత క్రూరానికి తెగబడ్డారో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు నిర్వహించిన సీన్ రిక్రియేషన్లో దారుణమైన నిజాలు తెలుగులోకి వచ్చాయి. అవి సభ్య సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ సంఘటన యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది అంటే.. ఆ సంఘటన తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.జూన్ 4న కేతన్ అగర్వాల్ ను చంపడానికి అతడికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ ప్రణాళిక రూపొందించారు. అయితే ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. దీంతో జూన్ 18న మరోసారి ప్రణాళిక రూపొందించారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం పది గంటల వరకు ఈ వ్యవహారం మీదనే వారిద్దరు చర్చలు సాగించారు.ఆరోజు ఉదయం 7 గంటల నుంచి వారిద్దరు ప్లాన్ అమలు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో చేతన్ తనను గుర్తుపట్టకుండా ఉండడానికి తన మొబైల్ దాటాను ఆఫ్ చేశాడు. జిపిఎఫ్ ఆప్షన్ కూడా డిస్ యాక్టివేట్ చేశాడు.ఆరోజు ఉదయం 8 గంటలకు తన షాప్ దగ్గరికి చేరుకున్నాడు. తన ఫోన్ అక్కడే పెట్టి.. ఎటు వెళ్లలేదు అన్నట్టుగా అందరిని నమ్మించాడు. ఒకవేళ ఎవరైనా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి మాట్లాడాలని.. తన దగ్గర పని చేసే కార్మికుడికి చెప్పాడు.తన మీద అనుమానం రాకుండా ఉండడానికి తన సంస్థలో పనిచేసే ఉద్యోగి ఫోన్ తీసుకొని.. కోట వద్దకు వెళ్లిపోయాడు. ఒకవేళ మాట్లాడాల్సిన అవసరం ఏర్పడితే అదే ఫోన్ నుంచి చేశాడు.ఆ కోట ప్రాంతంలో తనను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు హుడి ధరించాడు. తన మీద అనుమానం రాకుండా ఉండడానికి కొండమీదికి వెళ్లిపోయాడు.చేతన్ చెప్పినట్టుగానే కేతన్ అగర్వాల్ ను సియా కొండ ప్రాంతంలోని చివరి అంచు వరకు తీసుకొచ్చింది. అప్పటికి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలు దాటింది. చేతన్ కు సియా సైగలు చేయడం మొదలుపెట్టింది. అప్పటిదాకా అక్కడ దాక్కుని ఉన్న చేతన్ ఒక్కసారిగా బయటికి వచ్చి కేతన్ ను పైనుంచి కిందికి నెట్టేసాడు.ఆ తర్వాత వారిద్దరు కిందికి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల తర్వాత తన ఫోన్లో ఇంటర్నెట్ ఆన్ చేశాడు.ఇంటర్నెట్ ఆఫ్ చేస్తే తాను పోలీసులకు దొరకనని కేతన్ భావించాడు. కానీ పోలీసులు అదే ఆధారంతో అతడిని పట్టుకున్నారు. దాదాపు 10 గంటల 40 నిమిషాల పాటు అతడు ఇంటర్నెట్ నిలుపుదల చేశాడు. సీసీటీవీ ఫుటేజ్ లలో అతడు హుడీ ధరించిన చిత్రాలు దర్శనమిచ్చాయి. అతడి ఫోన్ కు వచ్చిన కాల్స్ వేరే వ్యక్తులు ఎత్తినట్టు పోలీసులు తమ పరిశీలనలో గుర్తించారు. అయితే సీన్ రీ క్రియేషన్ లో పోలీసులు కేవలం సియాను మాత్రమే తీసుకొచ్చారు.

# ఇండియాలో హైడ్రోజన్ ట్రైన్స్..

ముంబై,జూన్ 29, (న్యూస్ పల్స్)రోజురోజుకు మనుషుల సంఖ్య పెరిగిపోతుంది. ప్రయాణాలు చేసే వారి సంఖ్య కూడా అధికమవుతోంది. ప్రజల అవసరాలు పెరిగిపోతున్నాయి. ప్రజలు ఉపయోగించే సరుకులు కూడా అదే స్థాయిలో ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి అప్పుడు సరుకు రవాణా చేయడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు రైళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది.మనదేశంలో అనేక విధాలుగా విద్యుత్ తయారవుతున్నప్పటికీ.. ఎక్కువగా థర్మల్ విధానంలోనే కరెంటు తయారు చేస్తున్నారు. థర్మల్ కరెంటు తయారీకి బొగ్గు.. నీరు అవసరం. బొగ్గు అనేది ఒక పరిమితమైన వనరు. ఇలానే తవ్వుకుంటూ పోతే భవిష్యత్తులో బొగ్గు అనేది ఉండదు. అప్పుడు భవిష్యత్ తరాలు ఇబ్బంది పడుతుంటాయి. అందువల్లే సరికొత్త ఆవిష్కరణ చేశారు శాస్త్రవేత్తలు.విద్యుత్ కాకుండా.. బొగ్గును మండించడం ద్వారా కాకుండా.. హైడ్రోజన్ ద్వారా రైళ్ళను నడిపిస్తున్నారు.. ప్రపంచంలో ఇప్పటికే జర్మనీ, చైనా, జపాన్, అమెరికా దేశాలలో హైడ్రోజన్ తో నడిచే రైళ్లు ఉన్నాయి. అక్కడ అవి విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.. డీజిల్ రైళ్లకు ఇవి ప్రత్యామ్నయం. వీటివల్ల ఇంధనం ఖర్చు తగ్గుతుంది. కాలుష్యం ఉండదు. శబ్ద కూడా తక్కువ. కేవలం 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలోనే ఇంధనం నింపొచ్చు.. దీనివల్ల ఒక్కసారి నింపితే రైలు 1000 కిలోమీటర్ల వరకు ప్రయాణం సాగిస్తూ ఉంటుందిమనదేశంలో సరుకు రవాణా రైళ్ల ద్వారానే అధికంగా సాగుతూ ఉంటుంది. ప్రయాణికులు కూడా కార్యకలాపాలను రైళ్ల ద్వారానే సాగిస్తూ ఉంటారు. రైల్వే శాఖ రైళ్లను నడపడానికి విద్యుత్.. డీజిల్ అధికంగా వినియోగిస్తోంది.. వీటి ఖర్చు కూడా అధికంగా ఉంటున్నది. అందువల్లే హైడ్రోజన్ ఆధారంగా మన దేశంలో కూడా రైళ్లు నడపబోతున్నారు. ఇప్పటికే దేశంలో తొలి హైడ్రోజన్ ట్రైన్ చివరి దశ ట్రయల్ పూర్తయింది. హర్యాన రాష్ట్రంలోని జింద్ , సోనిపాట్ మార్గంలో 120 కిలోమీటర్ల వేగంతో ఈ రైలును పరీక్షించారు. అది విజయవంతం కావడంతో.. త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తారని తెలుస్తోంది. హైడ్రోజన్ రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తే రైల్వే శాఖ మీద ఆర్థికంగా ఒత్తిడి తగ్గుతుంది. మరిన్ని కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుంది.

## కేటీఆర్, సబితా ఇంద్రరెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.

రంగారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. కేటీఆర్ విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చి అనంతరం మహేశ్వరంలో కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గార్ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై దహనం చేసి తమ నిరసన వ్యక్తంచేశారు. మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు, ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి  ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్‌కు ఓర్వలేకపోతున్నారు. 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది.రేవంత్ రెడ్డి  నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం.. కేటీఆర్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అండమాన్ సముద్రం లో పెద్ద కరెంట్ ప్రాజెక్టు...

న్యూఢిల్లీ, జూన్ 29, (న్యూస్ పల్స్) అండమాన్.. బ్రిటిష్ కాలంలో ఇక్కడ అత్యంత కఠినమైన కారగారాలను నిర్మించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారిని ఇందులో వేసి చంపేశారు. నేటి ఆధునిక కాలంలో అండమాన్ పేరు గుర్తుకు వస్తే మనకు వెంటనే సముద్రం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక్కడ దీవులు.. వివిధ రకాల తెగలు.. అవన్నీ కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటాయి. అండమాన్ ప్రాంతం ప్రకృతి సంపదకు పెట్టింది పేరు. ఇక్కడ విశాలమైన సముద్ర తీరం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.అండమాన్ కేవలం సముద్ర తీర ప్రాంతంగా.. దీవుల సముదాయంగానే ఉండదు.. ఇకపై ఈ ప్రాంతం దేశం మొత్తానికి సరిపడా కరెంట్ ను ఉత్పత్తి చేయబోతోంది. అలాగని ఇక్కడ విస్తారమైన బొగ్గు గనులు లేవు. జీవ నదులు అంతకంటే లేవు. ఇలాంటి చోట విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది.. పైగా ఇది అత్యంత సున్నితమైన ప్రాంతం. అలాంటప్పుడు విద్యుత్ ఎలా తయారు చేస్తారు.. అనే ప్రశ్నలు మీలో వ్యక్తమవుతున్నాయి కదా.. దీనికి సమాధానమే ఈ కథనం.ప్రస్తుత కాలంలో విద్యుత్ అవసరాలు పెరిగిపోతున్నాయి. థర్మల్ పవర్ మీద ఎక్కువగా ఆధారపడితే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోంది. ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పుడు మాత్రమే జల విద్యుత్ తయారీ సాధ్యమవుతుంది. గాలి బాగా వీచినప్పుడు మాత్రమే హైడల్ పవర్ ఉత్పత్తి చేయవచ్చు. ఇక సోలార్ పవర్ అయితే.. వర్షాకాలంలో తగినంత స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యం కాదు. పైగా దీనికి భూమి చాలా కావాలి.ప్రకృతికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా.. విద్యుత్ అవసరాలు తీర్చుకునే మార్గం మీద మన దేశం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అండమాన్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతోంది. అండమాన్ అనేది హిందూ మహాసముద్రంలో ఒక భాగం. ఇక్కడ కేంద్రం హాట్ స్పాట్లను గుర్తించింది. ఎనర్జీ కన్వర్టర్లు.. హైబ్రిడ్ కన్వర్టర్లు ఏర్పాటు చేస్తారు. సముద్రం మీద ఒక వేదిక నిర్మించి.. వాటిపై వీటిని ఏర్పాటు చేస్తారు. ఇంటిగ్రేటెడ్ హైబ్రిడ్ పవర్ జనరేటర్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఇది మరికొన్ని సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుంది.సముద్రంలో కావలసినంత శక్తి ఉంటుంది. ఈ శక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. అలలు.. ఆటుపోట్లు.. ప్రబాహాల ద్వారా సహజ కదలికలు ఏర్పడతాయి. దీనివల్ల సముద్రంలో ఉన్న నీటి ఉష్ణోగ్రత ల వ్యత్యాసాన్ని కరెంట్ మాదిరిగా మార్చవచ్చు. సముద్ర జలాల్లో ప్రతి ఏడాది 9.2 లక్షల టెరా వాట్ (ఒక్క టెరా వాట్ పది లక్షల మెగా వాట్లకు సమానం) గంటల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు.సముద్రంలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి బ్లూ ఎనర్జీ మార్గాలు ఉపయోగపడతాయి. అనేక దేశాలు సముద్రంలో ఆటుపోట్లు.. ప్రవాహాలు.. కెరటాలు.. అలలు వంటి వాటితో విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే భారత్ ఇందుకు భిన్నంగా ఆలోచిస్తోంది. కేవలం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాకుండా.. సముద్ర జలాల మీద సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేస్తోంది. తద్వారా నదులు, సముద్ర జలాల మధ్య ఉన్న సాలినిటీ తేడాల ద్వారా కూడా కరెంటు తయారు చేసే మార్గాలను రూపొందిస్తుంది. భారత రూపొందించిన ఎక్స్క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో సంవత్సరానికి టెరా వాట్ అవర్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. ఇక మనదేశం ప్రతి ఏడాది 1600 టెరా వాట్ ల విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నది. ఈ ప్రకారం చూసుకుంటే దాదాపు 575 సంవత్సరాలపాటు కోతలు లేకుండా దేశం మొత్తానికి ఇక్కడి నుంచి విద్యుత్ అందించే అవకాశం ఉంటుంది. దీనికోసం ఇప్పటికే ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఓషన్ ఎనర్జీ అట్లాస్ రూపొందించింది..సముద్ర జలాల నుంచి విద్యుత్తు తయారు చేయడం మంచి పని అయినప్పటికీ.. దీనికోసం చేసే ఖర్చు కూడా అదే స్థాయిలో ఉంటుంది . ఒక మెగావాట్ టైడల్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 60 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలి. ఒకవేళ సోలార్ పవర్ కు మూడు నుంచి నాలుగు కోట్లు.. పవన విద్యుత్ కు నాలుగు నుంచి ఐదు కోట్లు సరిపోతాయి. వచ్చే రోజుల్లో టెక్నాలజీ పెరుగుతుంది కాబట్టి సముద్ర జలాల నుంచి విద్యుత్ ఉత్పత్తికి చేసే ఖర్చు తగ్గుతుందని తెలుస్తోంది . భవిష్యత్తు కాలంలో కేవలం సముద్రాలు మాత్రమే మనుషుల కరెంటు అవసరాలు తీర్చుతాయని నిపుణులు అంటున్నారు.

# చైనాకు దీటుగా భారత్ పెద్ద డ్యామ్

ఇటానగర్,జూన్ 29, (న్యూస్ పల్స్)టిబెట్ ప్రాంతంలోని యార్లుంగ్ త్సాంగ్పో నది దిగువ భాగంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యామ్ నిర్మాణాన్ని చైనా అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్‌కు మేడోగ్ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు. దీని సామర్థ్యం అక్షరాలా 60,000 మెగావాట్లు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, ఈ భారీ డ్యామ్ మన దేశ అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుకు కేవలం 50 కిలోమీటర్ల దూరంలోనే నిర్మితమవుతోంది. ఈ నిర్మాణం భారత్‌కు భద్రతా పరమైన , పర్యావరణ పరమైన సవాలుగా మారింది. దీనివలన రాబోయే రోజుల్లో ఈశాన్య రాష్ట్రాల్లో నీటి కొరత, వరదలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. చైనా చేస్తున్న ఈ జల కుట్రకు భారత్ అంతే వేగంగా, వ్యూహాత్మకంగా సమాధానం ఇవ్వడానికి సిద్ధమైంది. అరుణాచల్ లోని అప్పర్ సియాంగ్, సియాంగ్ జిల్లాల పరిధిలో సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ ను వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రభుత్వ రంగ దిగ్గజం ఎన్‌హెచ్‌పీసీ ఈ ప్రాజెక్ట్ బాధ్యతలను చూసుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గనుక పూర్తయితే ఇది భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రంగా నిలుస్తుంది. దీని అంచనా వ్యయం సుమారు రూ.1.5 లక్షల కోట్లు కావడం విశేషం. ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 47 బిలియన్ యూనిట్ల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి కానుంది. టిబెట్‌లో ప్రవహించే యార్లుంగ్ త్సాంగ్పో నది.. భారతదేశంలోకి ప్రవేశించగానే సియాంగ్ నదిగా మారుతుంది. ఆ తర్వాత అస్సాంలోకి వెళ్లాక దీనినే బ్రహ్మపుత్ర నది అని పిలుస్తారు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల్లోని కోట్ల మంది ప్రజల తాగునీరు, సాగునీరు, జీవనోపాధికి ఈ నదే ప్రధాన ఆధారం. నది ఎగువ భాగంలో చైనా అంత పెద్ద డ్యామ్ కట్టడం వల్ల నదీ ప్రవాహ దిశ పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ దెబ్బతినడమే కాకుండా, దిగువన ఉన్న భారతీయ ప్రాంతాలలో అకస్మాత్తుగా ఊహించని వరదలు వచ్చే ముప్పు ఉంది. అయితే. భారత్ నిర్మించబోయే సియాంగ్ ప్రాజెక్ట్ కేవలం కరెంట్ ఉత్పత్తి కోసమే కాకుండా.. చైనా ఒకేసారి నీటిని వదిలితే వచ్చే కృత్రిమ వరదలను అడ్డుకోవడానికి, నీటిని నిల్వ చేయడానికి ఒక రక్షణ కవచంలా ఉపయోగపడనుంది. సరిహద్దులు దాటి ప్రవహించే నదులపై భారీ ప్రాజెక్టుల విషయంలో పారదర్శకత పాటించాలని, సమాచారాన్ని పంచుకోవాలని, ముందస్తు సంప్రదింపులు జరపాలని భారత్ చైనాపై ఒత్తిడి తెచ్చింది. కానీ, ఇప్పటివరకు చైనా స్పందించలేదు.చైనా తీరుపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది.భారత్ అలా కాదు. అమెరికా మాదిరిగా ప్రయోజనాలు ఉండవు .. ప్రపంచం బాగుంటే చాలు అనుకునే టైపు. అలాగని తనను ఇబ్బంది పెట్టే దేశాలను భారత్ వదిలిపెట్టదు. అవసరమైతే అంతు చూస్తుంది. అంతానికి పోరాడుతుంది. బర్మా విషయంలో కూడా భారత్ అలానే వ్యవహరించింది. మన దేశానికి వ్యతిరేకమైన శక్తులను చైనా పెంచి పోషించి బర్మా తోలేది. బర్మా కేంద్రంగా ఆ శక్తులు మనమీద దాడులు చేసేవి. కాలా అనుగుణంగా భారత్ మారింది. ముఖ్యంగా గడిచిన 12 సంవత్సరాల కాలంలో భారత్ ఇంటి దొంగలను హతమార్చే పని పెట్టుకుంది.బర్మాలో దాగివున్న వ్యతిరేక శక్తులను తొక్కినార తీసింది. దీనికి బర్మా సహాయం కూడా తీసుకుంది. బర్మాలో ఒక దరిద్రమైన వ్యవస్థ ఉంది. అక్కడ సైనిక అధికారులే నేరుగా అధికారంలోకి వస్తుంటారు. గతంలో నోబెల్ శాంతి బహుమతి విజేత సూకీ బర్మా అధిపతి అయింది. అయితే అక్కడి సైనిక అధికారులు ఆమెను జైల్లో వేశారు. ఇప్పటికి జైలు నుంచి ఆమె విడుదల కాలేదు.ఇటీవల బర్మాకు కొత్త అధినేత వచ్చారు. ఆయన పేరు ఆంగ్ హ్లోయింగ్. ఆయనకు మన రక్షణ సలహాదారు అజిత్ దోవల్ ఫోన్ చేశారు. వెంటనే బర్మా అధినేత ఇండియాకు వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఆ తర్వాత అనేక రకాల చర్చలు జరిగాయి. అనంతరం సానుకూల దృక్పథంతో బర్మా అధిపతి వెళ్ళిపోయారు.. అజిత్ దోవల్  ఫోన్ చేయడానికి ప్రధాన కారణం.. ఇండియా, బర్మా, థాయిలాండ్ వరకు నిర్మించే కాలదాన్ ప్రాజెక్టు గురించి ప్రధానంగా చర్చించారు. దీనివల్ల భారత్ నుంచి ఈశాన్య రాష్ట్రాలకు, దేశాలకు సరుకులు రవాణా చేయడం ఈజీ అయిపోతుంది. ఈ ప్రాజెక్టులో భాగస్వామి అవుతారా.. లేదా అనే విషయం మీద క్లారిటీ తీసుకోవడానికి బర్మా అధినేతను ఇండియాకు పిలిపించారు.చైనా మాటలు నమ్మకుండా.. చైనా చెప్పినట్టు వినకుండా బర్మా అధినేత ఇండియాకు వచ్చారు. వాస్తవానికి బర్మాకు అధినేత అయిన తర్వాత ఆయన బీజింగ్ వెళ్లాల్సి ఉండేది. అజిత్ దోవల్ నుంచి ఫోన్ రాగానే బర్మా అధినేత నేరుగా ఇండియాకు వచ్చారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో అనేక రకాల చర్చలు జరిపారు. చివరికి సానుకూల దృక్పథంతో బర్మా తిరిగి వెళ్ళిపోయారు. సాధారణంగా ఇటువంటి వ్యవహారాలలో చైనా ముందుంటుంది. కానీ ఈసారి చైనాను మించిపోయింది భారత్. ఫారిన్ పాలసీలో సరికొత్త మార్పు తీసుకురావడంతో చైనా తలలు పట్టుకుంటుంది. ఎందుకంటే కాలాదాన్ అందుబాటులోకి వస్తే లాజిస్టిక్ రంగంలో భారత్ తిరుగులేని స్థానంలో ఉంటుంది. అది తెలిసే చైనా తెగ ఉడికిపోతుంది.

## జంట జలాశయాలు నిండకముందే హిమాయత్ సాగర్ గేట్ల ఎత్తివేత

### ఎవరిర ప్రయోజనాల కోసమంటు ప్రజల ఆగ్రహం!

హైదరాబాద్, నగరంలో ఒకవైపు తాగునీటి ఎద్దడి ఇంకా కొనసాగుతుండగానే, జంట జలాశయాలు పూర్తిగా నిండకముందే హిమాయత్ సాగర్, అజీత్ నగర్ వద్ద ఉన్న హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.            అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు, నగరవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి వేళ.. నీటి వృథా ఎందుకు? హైదరాబాద్లో ఈ సీజన్లో ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు.  నగరంలోని పలు ప్రాంతాలకు వాటర్ బోర్డ్ అధికారులు ఇప్పటికీ ట్యాంకర్ల ద్వారానే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.  ఇలాంటిక్లిష్టపరిస్థితుల్లో,జలాశయంపూర్తిగా  నిండకుండానే నీటిని కిందకు వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం మానేసి, ఫామ్,హౌస్లనుకాపాడేందుకు నీటినివదిలేస్తారా?” అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.ఫామ్ హౌస్లను కాపాడేందుకేనా?ఓఎస్ఆర్ జలాశయం సమీపంలో ఉన్న పలువురు ప్రముఖుల ఫామ్ హౌస్లలోకి నీరుచేరకుండాచూసేందుకే అధికారులు ఈ ముందస్తు చర్యలకు పాల్పడ్డారనిస్థానికులు ఆరోపిస్తున్నారు.  సామాన్య ప్రజల తాగునీటి అవసరాల కంటే కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకే అధికారులు, పాలకులు పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.  మూసిలోకి నీటి విడుదలముందుగా ప్రకటించినట్లుగానే, జలమండలిఅధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఓఎస్ఆర్ గేట్లను ఎత్తారు.  ???శయానికి చెందిన 8వ నంబర్ 1గేటును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పైకి లేపి, వెయ్యి క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేశారు.  జంట జలాశయాలు నింపాల్సిన నీటిని ఇలా నదిలోకి వదిలేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజల డిమాండ్ ఇదేపూర్తిగా నిండే వరకు ఆగాలిజంట జలాశయాలు పూర్తిగా నిండితేనే రాబోయే వేసవిలో హైదరాబాద్కు నీటి ఇబ్బందులుఉండవని, అంతవరకు గేట్లు ఎత్తకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.  అసలు ఎవరి ప్రయోజనాల కోసం, ఏ ప్రణాళికతో ఈ నీటిని వదిలేశారో వాటర్ బోర్డ్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ ఇక కష్టం.

హైదరాబాద్ జూన్ 29, (న్యూస్ పల్స్)వాహనదారులకు అలర్ట్.. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అంత సులువు కాదు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన పెంచడానికి రవాణాశాఖ సరికొత్త నిబంధనలను తీసుకువస్తోంది. గతంలో లాగా కేవలం  వెహికల్ నడపడం వస్తే సరిపోదు. ఇకనుంచి ఆర్టీఏ  నిబంధనల ప్రకారం అగ్నిపరీక్షలు పాస్ కావాల్సిందే. ఇందుకోసం రవాణాశాఖ సరికొత్త విధివిధానాలను రూపొందిస్తోంది. ఈ కొత్త విధానం ప్రకారం లైసెన్స్ ప్రక్రియ ఎలా ఉండబోతుందో ఇక్కడ తెలుసుకుందాం.కొత్త పరీక్షల విధానం:మొదటి దశ : ఎల్ఎల్ఆర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని, ఆన్‌లైన్ పరీక్షలో పాస్ కావాలి. ఇందులో ట్రాఫిక్ నియమాలపై కనీస అవగాహనను పరీక్షిస్తారు.2 ఆన్‌లైన్ టెస్టులు: ఎల్ఎల్ఆర్ వచ్చిన తర్వాత, తుది డ్రైవింగ్ టెస్ట్‌కు వెళ్లే లోపు అభ్యర్థులు మరో రెండు ఆన్‌లైన్ పరీక్షలు అటెండ్ అయ్యి, పాస్ కావాల్సి ఉంటుంది. వీటిని అభ్యర్థులు తమ ఇంటి నుంచే రాసుకోవచ్చుడ్రైవింగ్ టెస్ట్: పైన పేర్కొన్న ఆన్‌లైన్ పరీక్షల్లో పాసైన వారికి మాత్రమే టెస్ట్ ట్రాక్‌పై వాహనం నడిపేందుకు అనుమతి ఇస్తారు. ఏ దశలో ఫెయిలైనా మళ్లీ పరీక్ష రాయాల్సి ఉంటుంది.

# బెల్ట్ షాపులు ఉన్నందుకు కరెంట్ కట్

వరంగల్, జూన్ 29, (న్యూస్ పల్స్)జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామం మద్యపాన రహిత గ్రామంగా మారాలని ఇటీవల తీర్మానం చేసుకుంది. అదే లక్ష్యంతో ఒక నిర్ణయాన్ని అమలు చేసింది. గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్న ఆరుగురి ఇళ్లకు అధికారులు విద్యుత్ కనెక్షన్లను పూర్తిగా తొలగించారు. మద్యం రహిత గ్రామం కోసం గతంలో గ్రామసభలో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం మేరకే ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ శాతబోయిన రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయం హాట్ టాపిక్ అవుతోంది.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడవడం వల్ల స్థానిక యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. దీనివల్ల వారు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకునే ప్రమాదం ఉందని చాలా మంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును, కుటుంబాల

బాగును దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నియంత్రించాలని గతంలోనే గ్రామసభలో ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డు, కరెంటుతో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను కూడా నిలిపివేస్తామని సర్పంచ్ శాతబోయిన రాజు హెచ్చరించారు.గొప్ప  చరిత్ర, ఆధ్యాత్మిక విలువలు ఉన్న నష్కల్ గ్రామాన్ని ఆదర్శవంతమైన మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ శాతబోయిన రాజు నేతృత్వంలో గ్రామ పెద్దలు ఈ కఠినమైన నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ప్రజలందరితో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తీర్మానించారు. కాగా, ప్రస్తుతం కరెంటు కనెక్షన్ కోల్పోయిన వ్యక్తులు, ఇకపై గ్రామంలో ఎలాంటి మద్యం అమ్మేది లేదని ధికారికంగా బాండు పేపర్ రాసి ఇస్తేనే.. వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పంచాయతీ వర్గాలు స్పష్టం చేశాయి.

# హైదరాబాద్ లో నకిలీ గోల్డ్ మ్యాన్స్....

హైదరాబాద్ జూన్ 29, (న్యూస్ పల్స్)పొందూరు కాటన్ వేస్తారు. దానికి తగ్గట్టుగా వైట్ షూ ధరిస్తారు. మెడలో కిలోల కొద్ది బంగారం ధరిస్తారు. చివరికి మహిళలు కూడా అసూయపడే విధంగా బంగారు నగలు వేసుకుంటారు. పశువుల మెడలో వేసే పలుపు తాళ్ల మాదిరిగా బంగారు గొలుసులు ధరించి ట్రెండ్ సెట్టర్లుగా నిలుస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో ప్రత్యేకంగా గ్రూపులు నిర్వహిస్తూ ఉంటారు. సెలబ్రిటీలతో ఫోటోలు దిగుతూ ఉంటారు. సదర్ పండుగలు.. బోనాల పండుగలు.. ఇతర వేడుకల సమయంలో బంగారం ధరించి సందడి చేస్తుంటారు. వివిధ సినిమా ఫంక్షన్ల లో కనిపిస్తూ ఉంటారు. ఆటోగ్రాఫ్ లు ఇస్తూ అదరగొడుతుంటారు. చుట్టూ మళ్ళీ మార్బలంతో హల్ చల్ సృష్టిస్తుంటారు. ఒకప్పుడు ఇటువంటి బంగార్రాజులు ఒకరి ఇద్దరు మాత్రమే ఉండేవారు. ఇటీవల కాలంలో వీరి సంఖ్య పెరిగిపోయింది. ఓ నివేదిక ప్రకారం హైదరాబాదులో దాదాపు 50 మందికి పైగా ఇటువంటి గోల్డ్ మ్యాన్ లు ఉన్నారు. వీరంతా ఆ స్థాయిలో బంగారం ఎలా సంపాదించారు?. వీరికి ఆ బంగారం ఎక్కడి నుంచి వచ్చింది అనే విషయాల మీద ఆ మధ్య పోలీసులు ఫోకస్ పెట్టడంతో.. వీరి బాగోతం బయటపడింది. తాజాగా తెలంగాణ పోలీసులు అత్తాపూర్ ప్రాంతానికి చెందిన సూర్య కుమార్ అలియాస్ సూర్య భాయ్ ని అరెస్ట్ చేశారు. సూర్య ఒంటిమీద బంగారం ధరించి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచేవాడు. ఇతడికి సోషల్ మీడియాలో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇతడు ధరించిన బంగారం నిజమని చాలామంది అప్రోచ్ అయ్యారు. అందులో ఒకడిని సూర్య నిండా ముంచాడు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని హిమాయత్ నగర్ కు చెందిన ఒక కేఫ్ నిర్వాహకుడికి ఏకంగా 32. 30 లక్షలకు ముంచాడు. ఎంతసేపటికి బంగారం ఇవ్వకపోవడంతో ఆ వ్యక్తి సూర్యను నిలదీశాడు. దీంతో మూడు ఐఫోన్లు ఇచ్చాడు. 20 లక్షలకు చెక్కులు ఇచ్చాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు మళ్లీ ఆ కేఫ్ నిర్వాహకుడు కొంతమందితో కలిసి సూర్య ఇంటికి వెళ్లారు. అక్కడ గొడవ చేయడంతో.. సూర్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. సూర్యను పోలీసులు విచారించగా అతని అసలు రంగు బయటపడింది. సూర్య ధరించేది నిజమైన బంగారం కాదు. అది పూర్తిగా వన్ గ్రామ్ గోల్డ్. హైదరాబాద్ నగరంలో ఉన్న బంగారు బాబులు మొత్తం ధరించేది వన్ గ్రామ్ గోల్డ్ మాత్రమే. హైదరాబాదు నగరంలో నిజమైన గోల్డ్ ధరించే వారు కేవలం ఇద్దరు మాత్రమేనని తెలుస్తోంది వారు కూడా పాత బస్తిలో ఉంటారని పోలీసులు చెబుతున్నారు. మిగతా వారంతా ఇలా రోల్డ్ గోల్డ్ ధరించి.. జనాలను మోసం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో హైప్ కోసం ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు అంటున్నారు. ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఇరాన్ సుప్రీమ్ లీడర్ అంత్యక్రియలు.. భారత్ నుంచి హాజరయ్యేది వీళ్లేనా..?



అమెరికా , ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూలై 5 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు ఈ అంత్యక్రియల కార్యక్రమం జరగనుంది. భారత్ తరఫున కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరిటా బీహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ హాజరుకానున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వర్గాలు పేర్కొనగా దీనిపై ఇంతవరకు భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టిన తొలి రోజే 86 ఏళ్ల అలీ ఖమేనీ సహా 40 మంది అత్యున్నత సైనికాధికారులు మృతిచెందారు. ఖమేనీ కుమార్తె, అల్లుడు, కోడలు, మనవరాలు మృతిచెందగా.. కుమారుడు మొజ్తాబా కూడా గాయపడినట్లు వార్తలు వచ్చాయి. జూలై 9న ఖమేనీ స్వస్థలం మషాద్‌లో ఆయనను ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రెండు కోట్లకు మంది వరకు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికార వర్గాలు చెబుతున్నాయి. అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని నరేంద్ర మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు.

# 3 ఏళ్ల బాలికపై హత్యాచారం.. వృద్ధుడికి మరణ శిక్ష

మూడేళ్ల బాలికపై హత్యాచారానికి పాల్పడ్డ 65 ఏళ్ల వృద్ధుడికి పుణెలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ కేసు అత్యంత అరుదైనదని అడిషనల్ జడ్జి ఎస్ఆర్ సాలంఖే అభిప్రాయపడ్డారు. అత్యంత పాశవిక చర్యకు పాల్పడ్డ నిందితుడు భిమ్‌రావ్ కాంబ్లేకు మరణ శిక్ష విధించక తప్పదని అన్నారు. గతంలోనూ పలు నేరాలు చేసిన చరిత్ర భిమ్‌రావ్‌ది అని పేర్కొన్నారు. ఈ కేసులో కోర్టు భీమ్‌రావ్‌ను జూన్ 25న దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేసింది. మే 1న జిల్లాలోని భోర్ తెహసిల్‌లోని నస్రాపూర్ గ్రామంలో నిందితుడు దారుణానికి ఒడిగట్టాడు. చిన్నారికి మాయమాటలు చెప్పి పసువుల షెడ్డులోకి తీసుకెళ్లి దారుణానికి పాల్పడ్డాడు. చిన్నారి మృతదేహాన్ని షెడ్డులో గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసిన అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకున్నారు. గతంలోనూ నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.



# రజనీకాంత్ చుట్టూ.. ఐటీ ఉచ్చు...



హైదరాబాద్, జూన్ 29 (న్యూస్ పల్స్) ఆయన సాంప్రదాయని.. శుద్ధ పూసని టైపు. పైగా తనంత నిజాయితీ కలిగిన జర్నలిస్టు లేదని చెప్పుకుంటాడు. ఇంటర్వ్యూలు చేస్తాడు. అందులో లేకి ప్రశ్నలు అడుగుతాడు. అంతేకాదు, గతంలో ప్రైమ్ టైం లో వార్తలు చదివేవాడు. ఆ తర్వాత అతగాడి వ్యవహారం తెలిసి మేనేజ్మెంట్ కొద్ది రోజులు పక్కన పెట్టింది. కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేసింది. దీంతో అప్పటినుంచి అతడు కేవలం ఇంటర్వ్యూలు మాత్రమే చేస్తాడు. పైగా ప్రశ్నిస్తే శత్రువు అవుతాయేమో.. అయినా పర్వాలేదు ప్రశ్నిస్తూనే ఉంటా అంటూ గొప్ప గొప్ప పతిత్తు కబుర్లు చెబుతుంటాడు. ఇప్పుడు ఈ సుప్రసిద్ధ జర్నలిస్టు కు ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా వందల కోట్ల వెనకేసుకున్నాడట. ఒక్కొక్క ఇంటర్వ్యూకు 15 నుంచి 20 లక్షల వరకు వసూలు చేస్తున్నారట. పైగా ఈ విషయం మేనేజ్మెంట్ కి తెలిసి అంతర్గత విచారణ కూడా మొదలుపెట్టిందట. ఇటీవల ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో అతడేకంగా 11 కోట్లు పెట్టి అత్యంత విలాసవంతమైన ఫ్లాట్ కొనుగోలు చేశాడు. అక్కడితో ఆగిపోలేదు మోకీలా ప్రాంతంలో ఎనిమిది కోట్లతో విల్లా కొనుగోలు చేశాడు. మియాపూర్ ప్రాంతంలో ట్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కొనుకున్నాడు. ఇటీవల ఢిల్లీలో ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లి రావడానికి ఏకంగా స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఆధారాలు ఐటి శాఖకు తెలియడంతో అతడికి నోటీసులు జారీ అయ్యాయి. ఇక్కడితోనే ఆ జర్నలిస్ట్ సంపాదన వ్యవహారం ఆగిపోలేదు. బెంగళూరులో ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో భారీగా పెట్టుబడులు పెట్టాడు. ఇటీవల ఆ కంపెనీ మీద ఐటి అధికారులు దాడులు చేశాడు. అమరావతిలో అతడు కొనుగోలు చేసిన భూముల ధరలు భారీగా పెరిగిపోయాయి. కృష్ణయ్యపాలెంలో 18 ఎకరాల భూమి కొనుగోలు చేస్తే.. ఇటీవల సిఆర్డిఏ నుంచి తనకు ఫ్లాట్ రావాలని దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయాలు తెలియడంతో ఇన్కమ్ టాక్స్ అధికారులు అందరికీ నోటీసులు ఇచ్చారు. అంత కాదు హైదరాబాద్ రోడ్ నెంబర్ 36 లో నడుస్తున్న ఓ పబ్ లో ఇతడికి వాటా ఉంది. విశాఖపట్నంలో కూడా ఒక పబ్ ఉంది. గతంలో ఓ ప్రభుత్వం ఈయనకు భారీగా డబ్బు ఇచ్చింది. ఆ డబ్బులు మొత్తం క్యాష్ రూపంలో తీసుకున్నాడు. హైదరాబాద్ నగరంలో ఉన్న అన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్ లు ఒక పార్టీకి అనుకూలంగా పనిచేసే విధంగా ఒప్పందం కుదిరించాడు. అయితే ఆ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో.. ఆ డిజిటల్ ప్లాట్ఫామ్ నిర్వాహకులు ఇతడిని ప్రశ్నించారు.. తాను ఇప్పుడు ఆ డబ్బులు ఇప్పించలేనంటూ చేతులు కూడా ఎత్తేశాడు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది రాజకీయ నాయకులను ఇటీవల ఇంటర్వ్యూలకు పిలిపించాడు ఇతడు. వారి దగ్గర నుంచి భారీగానే లక్షల్లో వసూలు చేశాడు. అయితే మార్కెటింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ విషయం తెలియడంతో మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాదు తన బినామీతో వసూలు చేసిన మొత్తం కూడా మేనేజ్మెంట్ కు తెలియడంతో.. మేనేజ్మెంట్ ఇతడి మీద విచారణ మొదలుపెట్టింది. అటు ఏపీలో.. ఇటు తెలంగాణలో అనుకూలమైన ప్రభుత్వాలు లేకపోవడంతో.. ఈ సుద్దపూస జర్నలిస్ట్ పరిస్థితి సంకట స్థితిలో పడింది. చూడాలి మరి ఈసారి పోస్ట్ ఉంటుందా.. ఊడుతుందా..

# సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో కర్ణాటక ఓటర్లు

**సెడం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు**

**కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.**

**సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?**

**వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోధన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్ల అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి. ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు. ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓ ట వ ం ం ల ం నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది.

# జైపుర్‌లో విషాదం.. గోడ కూలడంతో ముగ్గురు కార్మికుల మృతి

రాజస్థాన్ జైపుర్‌లోని చందవాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా.. కూలీలతో సహా 12 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.



బేస్మెంట్‌లో ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు అధికారులు. శిథిలాల్లో చిక్కుకున్న మరి కొందరు కార్మికుల కోసం రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక జిల్లా కలెక్టర్ సందేశ్ నాయక్ సహా ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ రేపు బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ: భారత మిలిటరీకి కొత్త టాప్ ఆఫీసర్లు రానున్నారు. భారత ఆర్మీ చీఫ్‌గా మంగళవారం లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక బుధవారం భారత వైమానిక దళ వైస్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు స్వీకరిస్తారు. భారతీయ రక్షణ వ్యవస్థలో ఇటీవలే కొత్తగా ఇద్దరు ఉన్నత పదవులను అలంకరించిన విషయం తెలిసిందే. చీఫ్ ఆఫ డిఫెన్స్ స్టాఫ్‌గా జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి, నేవీ చీఫ్‌గా అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్.. బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.



ప్రస్తుతం ఆర్మీ వైస్ చీఫ్‌గా ఉన్న జనరల్ సేథ్.. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకుంటారు. ధీరజ్ సేథ్.. ఆర్మర్డ్ కాప్స్ చెందిన వ్యక్తి. ఆయన 1986లో ఆర్మీలో కమిషన్ అయ్యారు. మూడు దశాబ్దాల తర్వాత ఆర్మర్డ్ కాప్స్‌కు చెందిన ఆఫీసర్ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 1997లో చివరిసారి ఆర్మర్డ్ కాప్స్‌కు చెందిన జనరల్ రాయో చౌదరీ ఆర్మీ చీఫ్‌గా చేశారు. లెఫ్టినెంట్ జనరల్ సేథ్‌కు ఆపరేషనల్, స్ట్రాటజిక్, క్యాపబులిటీ డెవలప్మెంట్, ఇన్‌స్టిట్యూషనల్ డొమెయిన్స్‌లో విస్తృతమైన అనుభవం ఉన్నది. జూలై ఒకటో తేదీన ఐఏఎఫ్ వైస్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఐఏఎఫ్ చీఫ్‌గా ఉన్న ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో సమానంగా ఉన్న సీనియన్ అధికారి ఆయన. అయితే ఈ ఏడాది అక్టోబర్‌లో ఆయన పదవీకాలం పూర్తి కానున్నది. ప్రస్తుతం చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా దీక్షిత్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీడీఎస్ నేతృత్వంలో త్రివిధ దళాలకు చెందిన సీఐఎస్సీ పనిచేస్తుంది. ఆయన ఫైటర్ పైలట్ కూడా. బెంగుళూరులోని ఫ్లయిట్ టెస్ట్ స్క్వాడ్రన్‌లో కమాండింగ్ ఆఫీసర్‌గా చేశారు. ఆర్మీ చీఫ్‌గా సేథ్ రావడంతో.. వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ ఆ బాధ్యతలను స్వీకరిస్తారు.

# రాష్ట్రంలో అరు నెలల్లోపే అసెంబ్లీ ఎన్నికలు.. సిద్ధంగా ఉండాలని డీఎంకే శ్రేణులకు ఎంకే స్టాలిన్ పిలుపు..!

తమిళనాడు లో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నై లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు.




ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని అన్నారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

# పోచంపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**జులై 10న చేనేత సంఘ ఎన్నికలు**

భూదాన్ పోచంపల్లి, జూన్ 29 : పోచంపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి ఎండీ.యూసఫ్ అలీ సోమవారం విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణ : జూలై 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకునామినేషన్ల పరిశీలన: జూలై 5నామినేషన్ల ఉప సంహరణ, అభ్యర్థుల తుది జాబితా, గుర్తుల కేటాయింపు : జులై 6పోలింగ్, కౌంటింగ్ : జూలై 10. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకుఅనంతరం ఎన్నికల కౌంటింగ్ జరుగునని ఎన్నికల అధికారి తెలిపారు. సంఘంలో 9 మంది డైరెక్టర్లను రహస్య ఓటింగ్ పద్ధతిలో సభ్యులు ఎన్నుకుంటారని, ఇందులో ఇద్దరు మహిళా డైరెక్టర్లు, ఏడుగురిని జనరల్ కేటగిరీలో ఎన్నుకుంటారని ఆయన తెలిపారు.



# సంక్షేమం ఓట్లు రాలుస్తాయా...

విజయవాడ, జూన్ 29, సంక్షేమ పథకాలే కేవలం అధికారం తెచ్చిపెట్టవని తెలుగుదేశం పార్టీ గుర్తించినట్లుంది. సంక్షేమం అంటూ మళ్లీ ఎన్నికలకు వెళితే జనం మరోసారి అధికారాన్ని అప్పగించే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఈ విషయాన్ని నారా లోకేశ్ తో పాటు కూటమిలోని మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం సంక్షేమంతోనే తిరిగి అధికారంలోకి రావాలని భావిస్తే అది సాధ్యం కాదని, ప్రజలతో మమేకమై ఉంటేనే గెలుస్తామని వారు పదే పదే నేతలకు చెబుతున్నారు. ప్రజలతో ఉన్న సంబంధాలే గెలిపిస్తాయని చెబుతుండటం కూడా ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. నిజానికి లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ మాటలను బహిరంగంగా చెబుతున్నప్పటికీ చంద్రబాబు మనసులోనూ అదే ఉంటుంది. ఎందుకంటే గత వైసీపీ ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను అమలుచేసి తిరిగి అధికారంలోకి రావాలన్న కలను జనం చెదరగొట్టేశారు. పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం కేవలం పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, మూడు గ్యాస్ సిలిండర్లు ఇలాంటి పథకాల వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని కూడా అంచనాకు వచ్చినట్లు కనపడుతుంది. అందుకే సూపర్ సిక్స్ లో మిగిలి పోయిన హామీలను అమలు చేసే అవకాశం లేదని కూటమి నేతల మాటలను బట్టి అర్థమవుతుంది. ప్రధానంగా యాభై ఏళ్లు దాటిన వారికి పింఛను, మహిళలకు నెలకు 1,500 రూపాయలు వంటి పథకాలు అమలుకు ఈ మూడేళ్లలో నోచుకునే అవకాశాలు కూడా లేవన్నది స్పష్టంగా తెలుస్తుంది. ఎందుకంటే ఇప్పటికే సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే నెల తిరిగే సరికి అప్పులు తేవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంతో ఇంతో సహకారం అందించడం వల్ల ఈ రెండేళ్లు ఆర్థికంగా కొంత ఇబ్బందులు లేకుండా పాలన సాగించారు. కానీ రానున్న కాలంలో పరిస్థితులు ఎలా ఉంటాయన్నది చెప్పలేని పరిస్థితి. అందుకే సంక్షేమ పథకాలకు మంగళం పాడాలన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన సాగుతున్నట్లుంది. అయితే ప్రస్తుతం కొనసాగిస్తున్న పథకాలు మాత్రం కంటిన్యూ చేసి, మిగిలిన పథకాలు మాత్రం హోల్డ్ లోపెట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.కుల ప్రస్తావన లేకుండా సాధ్యమేనాజనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ లో నెరవేరుతుందా? అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. కులాల ప్రస్తావన చేయకుండానే రాజకీయాలు చేస్తానని పవన్ కల్యాణ్ చెప్పడం ఆచరణలో సాధ్యమేనా? అన్న చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అంటే కులాలతో ముడిపడి ఉన్న రాజకీయం. గత కొన్ని దశాబ్దాలుగా కులాల మధ్యనే రాజకీయం నడుస్తుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్ కుల జాడ్యాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని ప్రయత్నించడం సాహసోపేతమైన చర్యగానే చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అయినా కులం పునాదుల మీద నడవాల్సిందే. కొన్ని ఏళ్లుగా అన్ని పార్టీలూ అదే కోవలో నడుస్తున్నాయి.రాజకీయ చరిత్ర కుల ప్రస్తావన లేకుండానే... కానీ ఇటీవల పవన్ కల్యాణ్ తాను కులం ప్రస్తావన లేకుండానే రాజకీయాలు చేస్తానని చెప్పడం ఒకింత ఆశ్చర్యకరమే. కులాలు పేరు చెప్పి తాను ఓట్లు అడగనని కూడా పవన్ కల్యాణ్ అనడం వచ్చే ఎన్నికల ప్రచారం వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే గత ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ కులం ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లోనూ కాపు సామాజికవర్గం అండ పవన్ కల్యాణ్ కు అసవరం ఉంటుంది. అప్పుడు ఏం చేస్తారన్నది జనసైనికుల్లోనూ చర్చ మొదలయింది. అయితే పవన్ కల్యాణ్ కు సినిమాల పరంగా కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.బలమైన సామాజికవర్గాన్ని... కానీ రాజకీయాలకు వచ్చే సరికి వేరుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకున్న కాపు సామాజికవర్గాన్ని తెలివైన ఏ రాజకీయ నాయకుడు దూరం చేసుకోరు. పవన్ కల్యాణ్ కూడా అదే విశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయానికి తనను వదిలి వెళ్లరన్న ధీమాలో ఆయన ఉన్నారు. కేవలం కాపు సామాజికవర్గం ఓట్లతోనే ఎవరూ గెలవలేరన్న పవన్ కల్యాణ్ మాటల్లోనూ నిజం లేకపోలేదు. అందుకే ముందుగా మిగిలిన సామాజికవర్గ ఓటర్లను దగ్గరకు తీసుకోవడం ప్రథమ లక్ష్యంగా పవన్ కల్యాణ్ పెట్టుకున్నట్లు కనపడుతుంది.

# ఏపీ కేజీఎఫ్...జొన్నగిరి



కర్నూలు, జూన్ 29, ( మార్కెట్లోకి ఆంధ్ర బంగారం వచ్చేసింది. మేడిన్ ఆంధ్ర బంగారానికి మార్కెట్లో చోటు దక్కింది. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి గోల్డ్ మార్కెట్లోకి తీసుకొచ్చారు. జియో మైసూర్ సంస్థ తయారుచేసిన 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్లు షాపుల్లో కనిపిస్తున్నాయి. ఏపీ మ్యాప్ తో పాటు జొన్నగిరి గోల్డ్ మైన్స్ పేరుతో ముద్రవేశారు. ప్రస్తుతం కర్నూలులోని షరాబు బజారుకు చెందిన కొందరు వ్యాపారుల దగ్గర ఈ బిస్కెట్లు లభిస్తున్నాయి. బంగారం స్వచ్ఛత తెలిసేలా 999 నెంబర్ కూడా ముద్ర వేశారు. 24 క్యారెట్ల స్వచ్ఛత ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం ఈ 500 గ్రాముల బిస్కెట్ విలువ అక్షరాల రూ.75 లక్షలు పై మాటే. జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుంచి ప్రస్తుతానికి 100 కిలోలు మాత్రమే ఉత్పత్తి చేసి విక్రయించినట్లు కర్నూలు బంగారం వ్యాపారులు చెబుతున్నారు.ఇటీవల కర్నూలు జిల్లాలో జొన్నగిరి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్దదైన ప్రైవేట్ బంగారు గొనుల ప్రాజెక్టు ఉత్పత్తి మొదలైంది. 405 కోట్ల ఖర్చుతో ఇక్కడ బంగారాన్ని ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. జొన్నగిరి ప్రాంతంలో తయారైన బంగారాన్ని బయటకు విడుదల చేశారు. బ్రాండ్ ఏపీ పేరుతో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. రాయల్టీ రూపం లో జొన్నగిరి ద్వారా భారీగానే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.జొన్నగిరి వల్ల కర్నూలు జిల్లా స్వర్ణ గిరిగా మారిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఇప్పుడు మరో కేజీఎఫ్ ఆంధ్రప్రదేశ్లో వెలుగులోకి వచ్చింది. అది కూడా చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలోని గడుపల్లె మండలంలోని చిగురు గుంట ప్రాంతంలో ఉంది.సరిగా 2001లో ఇక్కడ గోల్డ్ మైన్స్ మూతపడ్డాయి. ఇప్పుడు వాటిని తెరిపించేందుకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇటీవల ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఇందులో రెండు కంపెనీలు పాల్గొన్నారు. గతంలో 263 హెక్టార్లలో ఇక్కడి గనులు విస్తరించి ఉన్నాయి. తాజాగా నిర్వహించిన సర్వేలో మరో తొమ్మిది హెక్టార్లను ఇందులో కలిపారు. గత ఎడాది ఇక్కడి బంగారు నిక్షేపాలపై అధికారులు సర్వే చేశారు. నివేదిక కూడా అందించారు. ఆ నివేదిక ప్రకారం ఇక్కడ 18 లక్షల టన్నుల ముడి బంగారు ఖనిజం ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.. ఒక టన్ను ముడి ఖనిజం నుంచి దాదాపు 5.5 గ్రాముల బంగారం లభిస్తుంది. ఈ ప్రకారం అక్కడ 8.5 టన్నుల బంగారం ఉండవచ్చని సమాచారం. ఒకవేళ ఈ మైండ్స్ మళ్లీ మొదలయితే 5000 మందికి ఉపాధి లభిస్తుంది.వాస్తవానికి ఈ గని ఇప్పటిది కాదు. దశాబ్దాల క్రితమే ఇక్కడ ముడి ఖనిజాన్ని తవ్వారు. అప్పట్లో గుడిపల్లె మండలంలో రెండు ప్రాంతాలలో గోల్డ్ మైన్స్ ఉన్నాయని గుర్తించారు. బిసానత్తం ప్రాంతంలో 1968, చిగురు గుంటలో 1978లో తవ్వకాలు మొదలుపెట్టారు. నాడు ఎంఈసిఎల్ సంస్థ ఆధ్వర్యంలో తవ్వకాలు ప్రారంభించారు. ఇక్కడ లభించే క్వార్జ్ రాయిని వెలికి తీసి.. విక్రయించడం మొదలుపెట్టారు. ఎంఈసిఎల్ దాదాపు 10 సంవత్సరాలపాటు క్వార్జ్ ను వెలికి తీసింది. నాడు కేజీఎఫ్ లోని భారత్ గోల్డ్ మైనింగ్ లిమిటెడ్ కు అందించింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఈ సంస్థ చెప్పుకోవడంతో ఘనుల నిర్వహణ కష్టంగా మారింది. ఆ తర్వాత ఇక్కడి గనులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ బీజీఎమ్ఎల్ 1982లో విక్రయించింది. 2001 వరకు ఇక్కడ బిజీ ఎంఎల్ సంస్థ ముడి ఖనిజాన్ని వెలికి తీసింది. ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురు కావడంతో ఈ గనులను మూసివేస్తూ బిజిఎంఎల్ నిర్ణయం తీసుకుంది. ఈ గనులకు సంబంధించి 263ఎ హెక్టార్ల భూమిని 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక చేసింది. బంగారం అన్వేషణలో భాగంగా 150 బోర్లు డ్రిల్ చేసింది.త్వరలో పూర్తిస్థాయిలో వినియోగదారుల కోసం మార్కెట్లోకి విడుదల చేస్తామని చెబుతున్నారు. ఈనెల 24న సీఎం ప్రారంభించిన వెంటనే కర్నూలుకు చెందిన బంగారం వ్యాపారులు కామిశెట్టి జగదీష్, చక్రవర్తి, శ్రీహరి మూర్తి తో పాటు పలువురు వ్యాపారులు బంగారాన్ని కొనుగోలు చేశారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగానే ఈ బంగారాన్ని అందుకున్నారు. ఓ వ్యాపారి ఒక గోల్డ్ బిస్కెట్ను వినియోగదారులకు విక్రయించినట్లు కూడా చెప్పారు. అయితే ఏపీ బంగారం దేశీయ మార్కెట్లోకి ప్రవేశించడం మాత్రం నిజంగా శుభపరిణామం.జొన్నగిరి గోల్డ్ మైనింగ్ తో విదేశీ మరకద్రవ్యం దేశం దాటిపోదాంటున్నారు వ్యాపారులు. ప్రస్తుతానికి ప్రభుత్వం ఎలాంటి పన్నులు, రాయితీలు లేవు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి ఏ పన్నులు వర్తిస్తాయో.. జొన్నగిరిలో బంగారానికి కూడా వర్తిస్తాయని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో ఈ గోల్డ్ మైనింగ్ ప్రారంభం కావడంతో.. జువెలరీ క్లస్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలోనే తవ్వకాల ద్వారా వెలికితీసిన మేలిమి బంగారం మార్కెట్లోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గోల్డ్ మైన్లో ఉత్పత్తి చేసిన 99శాతం స్వచ్ఛత కలిగిన బంగారు బార్లు ఇప్పుడు కర్నూలు నగరంలోని షరాఫ్ బజార్లోని జ్యువెలరీ దుకాణాల్లో అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సింబల్తో రూపొందించిన ఈ బంగారం వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది.2015 నుంచి జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జొన్నగిరిలో బంగారు నిక్షేపాల వెలికితీత కొనసాగుతోంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ బంగారం ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో రాష్ట్రంలోనే తొలిసారిగా ఉత్పత్తి అయిన బంగారం ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రత్నాలసీమగా పేరొందిన కర్నూలు ఇప్పుడు బంగారం ఉత్పత్తికి కూడా కేంద్రంగా మారడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తొలి బంగారు బార్లను కొనుగోలు చేసిన వారిలో వాసవి బులియన్ కార్పొరేషన్కు చెందిన కామసిటి జగదీష్, కేఎంఎస్ జువెలర్స్కు చెందిన శ్రీహరిమూర్తి, సాయి సంతోష్ జువెలర్స్కు చెందిన చక్రపాణి ఉన్నారు. వీరితో పాటు కోయంబత్తూరుకు చెందిన ఎమ్రోల్డ్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాసన్ కూడా బంగారు బార్ను అందుకున్నారు. కొందరికి ఒక కిలో, మరికొందరికి అర కిలో బంగారు బార్లను అందజేసినట్లు తెలిపారు.జొన్నగిరి బంగారం నాణ్యత అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోదని జ్యువెలరీ వ్యాపారులు చెబుతున్నారు. 99 శాతం స్వచ్ఛతతో లభిస్తున్న ఈ బంగారం స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి దిగుమతి అయ్యే బంగారంతో సమానమైన నాణ్యత కలిగి ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, స్థానికంగా ఉత్పత్తి కావడంతో రవాణా, బీమా వంటి అదనపు ఖర్చులు తగ్గి వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.'మన బంగారం.. మన ఆంధ్రప్రదేశ్ది' అనే నినాదంతో ఈ బంగారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని జ్యువెలరీ షాపుల యజమానులు తెలిపారు. జొన్నగిరి గోల్డ్తో తయారైన ఆభరణాలపై ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడంతోపాటు ప్రతి గ్రాముపై అదనపు ప్రయోజనాలు కల్పించేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. కర్నూలు నేలలో వెలిసిన ఈ బంగారం రాష్ట్ర ఖనిజ రంగానికి కొత్త గుర్తింపునివ్వడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కూడా కొత్త దిశ చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## తాండూర్ లయన్స్ క్లబ్కు నూతన సారథ్యం..

### అధ్యక్షుడిగా ఠాకూర్ ఉమ్రావ్ సింగ్

### సేవా కార్యక్రమాల విస్తరణే లక్ష్యమన్న నూతన అధ్యక్షుడు

తాండూర్:సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ 2026?2027 సంవత్సరానికి నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.లయన్ ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ అధ్యక్షుడిగా, లయన్ తాటిపాముల సాంబమూర్తి కార్యదర్శిగా, లయన్ జి. రాజన్న కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా, ప్రతిష్ఠాపన అధికారిగా పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు. రీజియన్ ఛైర్పర్సన్ లయన్ బొమ్మ బాపు రెడ్డి,రీజనల్ కోఆర్డినేటర్ దుద్దిల్ల నారాయణరావు లు ప్రత్యేక అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి సభ్యుడితో కలిసి పనిచేస్తామని తెలిపారు. విద్య, వైద్యం, రక్తదాన శిబిరాలు, పేదలకు చేయూత, పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు లయన్ డి. రాజయ్య, మాజీ కార్యదర్శి లయన్ ఎం. బాల ప్రసాద్, మాజీ కోశాధికారి లయన్ కె. సంతోష్, ప్రోగ్రామ్ ఛైర్పర్సన్ లయన్ ఎం. రాంచందర్ తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లకు ఎలక్ట్రికల్ స్టవ్వు పంపిణీ

### ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న 44,346 అంగన్వాడి సెంటర్లకు ఎలక్ట్రికల్ స్టవ్( ఇండక్షన్ స్టవ్)లు, పాత్రలు పంపిణీలో భాగంగా గురజాల నియోజకవర్గంలోని 315 అంగన్వాడి సెంటర్లకు పంపిణీ చేశారు. ఈ మేరకు సోమవారం పిడుగురాళ్ల పట్టణంలోని ఎండిఓ కార్యాలయం కాంపౌండ్ లోని, ఐసిడిఎస్ కార్యాలయం నందు పిడుగురాళ్ల ఐసిడిఎస్ మరియు గురజాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్లకు పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్ల టీచర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని యరపతినేని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని తో పాటు బిజెపి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల మండల టిడిపి అధ్యక్షులు గండికోట వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ బాబావలి, పిడుగురాళ్ల మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొత్త వెంకట సుబ్బారావు, పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ ఇరువురి శ్రీనివాసులు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ మహిళ నాయకురాలు చల్లగుండ్ల సీత, పిడుగురాళ్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మాచవరం మండల టిడిపి అధ్యక్షులు బడిగుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల సిడిపిఓ రాజేశ్వరి, పలువురు సూపర్వైజర్లు, పలువురు కూటమి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# రాజకీయాలకు గుడ్ బై...

కడప, జూన్ 29, కడప జిల్లాలో రాజకీయాలు మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి దూకుడుగా ముందుకు సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. గత ఎన్నికల్లో ఎదురైన ఓటమిని తట్టుకొని మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేసే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో వివాదం సద్దుమణగడం లేదు. రోజురోజుకు ఆ సమస్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి తేల్చేసినట్లు ప్రచారం నడుస్తోంది.కడప జిల్లాలో 1978లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేశారు రాజశేఖర్ రెడ్డి. అలా గెలిచిన రాజశేఖర్ రెడ్డి మంత్రిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా కడప జిల్లాలో కొనసాగుతూ వస్తోంది. రాజశేఖర్ రెడ్డి ది ఉమ్మడి కుటుంబం. ఈ పరిస్థితుల్లో రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒకవైపు రాణిస్తుంటే.. కడప జిల్లా బాధ్యతలు వైయస్ వివేకానంద రెడ్డి చూసేవారు. కుటుంబంలో ఎంతోమంది ఉన్నా వివేకాకు ఛాన్స్ ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. అన్న ఆదేశాలను క్రమం తప్పకుండా పాటించేవారు వివేకానంద రెడ్డి. ఈ క్రమంలో ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి ఉన్న రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు. ఎప్పుడైతే రాజశేఖర్ రెడ్డి చనిపోయారో.. నాటి నుంచి వివేకానంద రెడ్డి ప్రాధాన్యత తగ్గించి.. భాస్కర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి.2014 తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లోనే వివేకానంద రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జిల్లా పై ఉన్న పట్టు దృష్ట్యా జగన్మోహన్ రెడ్డి పార్టీలోకి తెచ్చుకున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా వివేకానంద రెడ్డికి జగన్మోహన్ రెడ్డి పెద్దగా ప్రాధాన్యం కల్పించలేదు. 2019 ఎన్నికల్లో కడప పార్లమెంటు సీటు షర్మిలకు ఇద్దామని ప్రతిపాదించారు వివేకానంద రెడ్డి. అటు తరువాత వివేకానంద రెడ్డి హత్యకు గురి కావడం.. అది రాజకీయ లబ్ధి కోసం చేసిన హత్య అని.. అవినాష్ రెడ్డి తో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి చేయించారంటూ వివేక కుమార్తె సునీత, వైయస్ షర్మిల సైతం ఆరోపించారు. ప్రజల్లోకి ఈ అంశం బలంగా వెళ్ళింది. అవినాష్ రెడ్డి తక్కువ ఓట్లతో మొన్నటి ఎన్నికల్లో బయటపడ్డారు.అయితే ఇప్పుడు వివేకానంద రెడ్డి హత్య కేసు మళ్లీ రీఓపెన్ అయింది. ఈసారి ఎంపీ అవినాష్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించడం ఖాయం. పైగా మునుపటిలా కేంద్ర ప్రభుత్వ సహాయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు. అందుకే ఈసారి దొరికిపోతామని అవినాష్ రెడ్డికి తెలుసు. ఆపై రాజకీయ ప్రత్యర్థులు బిటెక్ రవి, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు పట్టు బిగిస్తున్నారు రాజకీయంగా. మునుపటిలా జిల్లాలో రాజకీయాలు చేయలేమని అవినాష్ రెడ్డి గుర్తించారు. జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెప్పారు. తనకు బాధ్యతలు నుంచి తప్పించాలని.. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయనని కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. ఎంత నిజం ఉందో చూడాలి.

# తాడో పేడో అంటున్న ధర్మాన సోదరులు

శ్రీకాకుళం, జూన్ 29,వైయస్ జగన్మోహన్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకునేందుకు ధర్మాన సోదరులు సిద్ధమయ్యారన్న ప్రచారం శ్రీకాకుళం పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. దానికి ప్రధాన కారణం దువ్వాడ శ్రీనివాస్. వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న శ్రీనివాస్ పై కొద్ది నెలల కిందట సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీకి ఇబ్బందులు వస్తున్నాయని చెప్పి సస్పెన్షన్ వేటు వేశారు. అయితే దీని వెనుక ధర్మాన సోదరుల హస్తం ఉందని దువ్వాడ శ్రీనివాస్ ఆరోపిస్తూ వచ్చారు. ధర్మాన సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు కూడా చాలా సందర్భాల్లో. అయితే దువ్వాడ శ్రీనివాస్ పై కేవలం సస్పెన్షన్ వేటు కాదని.. పూర్తిగా పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని ధర్మాన సోదరులు పట్టుబడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. లేనిపోని వివాదాలతో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది ధర్మాన సోదరుల అభిప్రాయం.కేవలం దువ్వాడ శ్రీనివాస్ లో ఉన్న దూకుడు తనం చూసి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారు. కింజరాపు ఫ్యామిలీని నియంత్రించేందుకు వీలుగా దువ్వాడ శ్రీనివాస్ కు ప్రోత్సాహం అందించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన సరే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఒకానొక దశలో మంత్రి పదవి ఇస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే 2024లో పార్టీ మొత్తం ఓడిపోయింది. అప్పుడు కూడా దువ్వాడ శ్రీనివాస్ పై నమ్మకం పెట్టుకుని మరీ జగన్ మోహన్ రెడ్డి చాన్స్ ఇచ్చారు. కానీ జగన్ అవకాశాలు ఇవ్వడం తప్పించి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాలేకపోతున్నారు అనేది హై కమాండ్ కు నివేదికలు అందాయి. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా ప్రభంజనం వీచినా.. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాకపోవడం వెనుక ఆయన వ్యక్తిగత వ్యవహార శైలి ఉందన్నది ఒక నివేదిక.తన కుటుంబ వ్యవహారాలను వీధిన పడేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టారు. లేనిపోని వివాదాల్లో చిక్కుకున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఆ పరిణామాలు జరిగిన వెంటనే జగన్మోహన్ రెడ్డి ఆయనపై చర్యలు తీసుకోలేదు. కొద్ది నెలల తర్వాత ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. కానీ ధర్మాన సోదరులు పనిగట్టుకుని తనపై సస్పెన్షన్ వేటు వేయించారు అని ఆరోపిస్తూ వచ్చారు దువ్వాడ శ్రీనివాస్. ఇప్పుడు కూడా ఆయన తాను తిరిగి వైసిపిలోకి వస్తానని.. ధర్మాన సోదరుల పని పడతానని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటువంటి నేతను శాశ్వతంగా బహిష్కరించాల్సింది పోయి ఎంటర్టైన్ చేస్తున్నారు అంటూ ధర్మాన సోదరులు ఆగ్రహంతో ఉన్నారు. తక్షణం దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ చేయకపోతే తాము శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం చేయమని భీష్మించుకుని కూర్చున్నారట. అందుకే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ యూటర్న్ తీసుకున్నారు. కింజరాపు ఫ్యామిలీని మళ్లీ టార్గెట్ చేసుకోవడం మొదలుపెట్టారు. మరి జగన్ ధర్మాన సోదరుల ఒత్తిడికి తలొగ్గుతారా లేదా అన్నది చూడాలి.

## ఘనంగాముళ్లపూడి వెంకటరమణ ౯౫వ జయంతి

ముళ్లపూడి వెంకటరమణ 95వ జయంతి సందర్భంగా అక్షజ్ఞ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో, ముళ్లపూడి కుటుంబ సభ్యుల సౌజన్యంతో '50 ఏళ్ల భక్తకన్నప్ప' చిత్ర ప్రదర్శన నిర్వహించారు.చిత్ర ప్రదర్శనకు ముందు అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురించిన 'గిరీశం లెక్చర్లు', 'ఇద్దరమ్మాయిలు ముగ్గురు అబ్బాయిలు', 'భక్తకన్నప్ప వెండితెర నవల' పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హాస్యానందం మాసపత్రిక నిర్వహించిన ముళ్లపూడి వెంకటరమణ సింగిల్ పేజీ హాస్యకథల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, శాంతా బయోటిక్స్ వ్యవస్థాపకుడు కె. ఐ. వరప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఛాయాగ్రాహకులు, దర్శకులు ఎస్. గోపాల్ రెడ్డి, ఛాయాగ్రాహకుడు ఎం.వి. రఘు, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు సి.వి.ఎల్.ఎన్. ప్రసాద్, హాస్యానందం మాసపత్రిక ఎడిటర్ రాము తదితరులు హాజరయ్యారు.అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రతినిధి వెంకట్ స్వాగతోపన్యాసం చేశారు.

# సమ్మర్ స్పెషల్.. ఫ్రిజ్ నీరు , కుండ నీరు..



గతంలో మన పెద్దలు, మట్టి కుండలలో నీటిని నిల్వ చేసుకునేవారు. వేసవిలో వేడిని తగ్గించడానికి మట్టి కుండ నీరు ఎక్కువగా తాగేవారు. కానీ, ఇప్పుడు చాలా మంది ఎక్కువగా ఫ్రిజ్ నీరు తాగడానికి ఇష్టపడుతున్నారు. అయితే, ఫ్రిజ్ నీరు ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఈ వేసవిలో, మట్టి కుండ నీరు తాగాలని సూచిస్తున్నారు. మట్టి కుండ నీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తాయని చెబుతున్నారు.

**మట్టి కుండ నీటి ఆరోగ్య ప్రయోజనాలు:**

మట్టి కుండలో నిల్వ ఉంచిన నీరు సహజమైన చల్లదనాన్ని, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, శరీర జూఊ స్థాయిలను సమతుల్యం చేయడం, సహజంగా మలినాలను తొలగించడం ద్వారా మెటబాలిజంను పెంచుతుంది. అలాగే, సన్‌స్ట్రోక్ (వడదెబ్బ) నుండి రక్షించి, గొంతుకు హాయిని ఇస్తుంది.

**ఫ్రిజ్ నీరు**ఫ్రిజ్ నీరు తాగడం సాధారణంగా సురక్షితమే అయినా, అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఇది జీర్ణక్రియను మందగించడం, గొంతు సమస్యలు, జలుబు, శరీర ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా మార్పులు తీసుకురావడం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా బయట ఎండలో నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్ నీరు తాగకపోవడం మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**ఆరోగ్యానికి ఏ నీరు మంచిది?**

ఫ్రిజ్ నీరు కంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మట్టి కుండ సహజంగా నీటిని చల్లగా ఉంచుతుంది. ఫ్రిజ్ నీరు.. చల్లగా ఉంటుంది కానీ ఎక్కువ చల్లదనం కొద్దిగా కడుపు, జీర్ణక్రియకు ఇబ్బంది కలిగించవచ్చు. మొత్తానికి, వేసవిలో ఫ్రిజ్ నీరు కంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఫోన్ చూస్తూ తింటే ఆరోగ్య సమస్యలు తప్పవు

భోజనం చేసేటప్పుడు మొబైల్ ఫోన్ లేదా టీవీ చూడటం సాధారణ అలవాటుగా మారింది. కానీ ఇలా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆహారాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినడం ఆరోగ్యానికి ముఖ్యమని చెబుతున్నారు. కానీ చాలా మంది సోషల్ మీడియా రీల్స్, వీడియోలు చూస్తూ తింటున్నారు. ఈ అలవాటు వల్ల శరీరానికి అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. మొబైల్ చూస్తూ తింటే కలిగే సమస్యలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఊబకాయం:**

మొబైల్ లేదా టీవీ చూస్తూ తినడం వల్ల మెదడు ఆహారంపై దృష్టి పెట్టక, ఆకలిని గుర్తించలేక అవసరానికి మించి ఎక్కువ తింటారు. ఇది ఊబకాయానికి దారితీస్తుంది. ఈ అలవాటు వల్ల ఆహారాన్ని సరిగ్గా నమలకుండా మింగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు వస్తాయి.



**జీర్ణ సమస్యలు:**

మొబైల్ లేదా టీవీ చూస్తూ తినడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి తీవ్రమైన జీర్ణ సమస్యలు వస్తాయి. ఇది పరిమితికి మించి తినడం, బరువు పెరగడం, ఆహారాన్ని సరిగ్గా నమలకపోవడం వల్ల పోషకాల లోపానికి దారితీస్తుంది.


**డయాబెటిస్ ప్రమాదం:**

మొబైల్ లేదా టీవీ చూస్తూ ఎక్కువగా తినడం, బరువు పెరగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇది డయాబెటిస్ వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. తినేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు

భోజనం చేసేటప్పుడు మొబైల్ ఫోన్ లేదా టీవీ చూడకపోవడం మంచిది. ఆహారం మీదే దృష్టి పెట్టి నెమ్మదిగా తినండి. ఆహారాన్ని బాగా నమలండి. భోజనం చేసిన వెంటనే ఎక్కువగా నీరు తాగకుండా కొంత సమయం తర్వాత తాగండి.

ఆరోగ్యంగా ఉండాలంటే చిన్న చిన్న అలవాట్లలో మార్పులు చేయడం చాలా అవసరం. భోజనం చేసే సమయంలో మొబైల్‌కు దూరంగా ఉండటం మంచిది.

# ఫ్యాటీ లివర్‌తో పరేషాన్



ఫ్యాటీ లివర్.. అంటే కాలేయ కణాల్లో అధికంగా కొవ్వు పేరుకుపోయే సమస్య! ఒకప్పుడు అతిగా మద్యం తాగేవారికి మాత్రమే ఎక్కువగా వచ్చేది. కానీ.. ఇటీవలికాలంలో ఊబకాయం, మధుమేహం, మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ (మన శరీరం మనం తిన్న ఆహారాన్ని శక్తిగా మార్చుకునే ప్రక్రియను మెటబాలిజం అంటారు. ఆ ప్రక్రియలో లోపం తలెత్తితే దాన్ని మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ అంటారు) వంటి వాటివల్ల ఫ్యాటీలివర్ బారిన పడుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మరీ ముఖ్యంగా.. రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఈ సమస్యతో బాధపడుతున్నవారి సగటు జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉందని ది కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఎస్ఐఆర్) నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. అధ్యయనంలో భాగంగా సీఎ?సఐఆర్ దేశవ్యాప్తంగా 27 పట్టణాల్లో 10 వేల మందిని ఎంపిక చేసి.. వారిలో 7764 మందికి పరీక్షలు చేయించారు. వారిలో 38.9 శాతం మంది 'మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ (ఎంఏఎస్ఎల్‌డీ)' బారిన పడ్డట్టు తేలింది. హైదరాబాద్‌లో ఈ సగటు 40.9 శాతంగా (పురుషుల్లో 46శాతం, మహిళల్లో 36.2శాతం) ఉండగా.. ఢిల్లీలో 41.3శాతం, చెన్నైలో 41.2శాతం, బెంగళూరులో 40.6 శాతంగా ఉన్నట్టు వెల్లడైంది. మెట్రోనగరాలు, పట్టణాల్లోనే కాదు.. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా గ్రామాల్లో సైతం దీని బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతోందని.. మధ్యవయసువారిలో మాత్రమే కాక యువతలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవనశైలి మార్పులు, ఊబకాయం, మధుమేహం కారణంగా ఈ సమస్య వేగంగా పెరుగుతోందని వారు హెచ్చరిస్తున్నారు. అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో అది ముదిరేవరకూ ఎలాంటి లక్షణాలూ కనిపించవు! అందుకే వైద్యనిపుణులు దీన్ని సైలెంట్ డిసీజ్‌గా పేర్కొంటున్నారు.

**ఏఐజీ సర్వే..**

హైదరాబాద్‌లోని ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆస్పత్రి కూడా ఫ్యాటీ లివర్ విస్తృతిపై సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో పాల్గొన్న మొత్తం 1028 ఐటీ ఉద్యోగుల్లో.. 46 శాతం మందికి ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నట్లు తేలింది. అలాగే.. వారిలో 51 శాతం మంది మధుమేహ బాధితులు, 25? మంది హెపటైటిస్ బాధితులు ఉన్నారని వైద్యులు వివరించారు. మధుమేహ బాధితుల్లో క్యాన్సర్ ముప్పు కూడా ఎక్కువగా ఉందని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో దాదాపు 5 వేల మందిపై అధ్యయనం చేయగా 38 శాతం ఉన్నట్లు నిర్ధారణఅయ్యింది. ఈ అధ్యయనం ఇంకా కొనసాగుతుంది. ఇటీవలికాలంలో ప్రజల జీవన శైలి బాగా మారింది. ఆహార పదార్థాల వినియోగంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శారీరక శ్రమ చేసేవారి సంఖ్య తగ్గి.. ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. ఇవన్నీ ఫ్యాటీ లివర్‌కు కారణాలేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అయితే దీనిని పెద్దగా ఎవరు పట్టించుకోవడం లేదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆస్పత్రికి వెళ్తే.. వైద్యపరీక్షల్లో ఫ్యాటీ లివర్ ఉన్న విషయం బయటపడుతోందని వారు పేర్కొన్నారు. ఫ్యాటీ లివర్‌ను నిర్లక్ష్యం చేస్తే.. అది లివర్ సిరోసి?సకు (కాలేయం గట్టిపడే సమస్య), చివరకు కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. కాలేయ క్యాన్సర్ బాధితుల్లో చాలామందికి ఆ సమస్య ఫ్యాటీ లివర్‌తోనే మొదలవుతోందని తెలిపారు. అంతేకాదు.. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి గుండె జబ్బుల ప్రమాదం రెండింతలు ఎక్కువగా ఉంటుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఊబకాయం, మధుమేహం, అధిక కొవ్వు.. ఇవన్నీ కలిసి మెటాబాలిక్ సిండ్రోమ్‌కు దారి తీస్తాయని, ఇది కేవలం కాలేయ సమస్యగా చూడకూడదని వైద్యులు వివరిస్తున్నారు. కాబట్టి.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటే ఫ్యాటీ లివర్ సమస్య బారిన పడకుండా ఉండొచ్చని సూచిస్తున్నారు.

**ఫ్యాటీ లివర్ రావడానికి ప్రధాన కారణాలు**

ఫ్యాటీ లివర్ సమస్యను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా తగ్గించవచ్చు. అయితే, సాధారణంగా ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. ముందుగానే పరీక్షల ద్వారా గుర్తించగలిగితే మాత్రం.. 3 నుండి 6 నెలల్లో పూర్తిగా రివర్స్ చేయగలం. దీనికి అనేక రకాల మంచి మందులు ఉన్నాయి. అడ్వాన్స్ స్టేజీలో వచ్చిన వారికి కూడా నయం చేయవచ్చు. అయితే, ఈ సమస్య బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి. రోజుకు కనీసం 30 నుంచి 45 నిమిషాలు వ్యాయామం చేయాలి. వారానికి మూడుసార్లు వేగంగా నడవడం.. ఏ సమస్యలూ లేకపోతే రన్నింగ్ వంటివి చేయాలి. చక్కెర వినియోగం తగ్గించాలి. నూనెలో వేయించిన ఆహారం ఎక్కువగా తినకూడదు. అధిక బరువు ఉంటే తగ్గాలి. వైద్యుల సూచనల ప్రకారం.. కాలేయం పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయించాలి. బయటి ఆహారం చాలా మేరకు తగ్గించాలి. ఇంట్లోనే వండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. మధుమేహం ఉంటే.. దాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. ఫ్యాటీ లివర్ సమస్య లేనివారితో పోలిస్తే.. ఆ సమస్యతో బాధపడేవారు కాలేయ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం 10రెట్లు ఎక్కువ. అలాగే.. ఆ సమస్య వల్ల గుండెకు 2 నుంచి 4 శాతం అధిక రిస్కు ఉంటుంది. కాబట్టి ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరి.

# జలుబు దగ్గు ఉన్నప్పుడు అరటిపండు తినడం మంచిదేనా?




అరటిపండ్లు పోషకాల పవర్ హౌస్. ఇవి పొటాషియం, ఫైబర్, విటమిన్ ః6, అ సమృద్ధిగా కలిగి ఉండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, రక్తపోటును నియంత్రిస్తాయి. అలాగే జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటూ తక్షణ శక్తిని అందిస్తాయి. రోజుకు ఒకటి-రెండు అరటిపండ్లు తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడుతుందని, మలబద్ధకం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే దగ్గు లేదా జలుబు ఉంటే, వీటిని తినకూడదని చాలా మంది సలహా ఇస్తారు. అరటిపండ్లు జలుబు చేస్తాయని, శరీరంలో శ్లేష్మాన్ని పెంచుతాయని చెబుతారు. అయితే, ఇందులో నిజమెంత? ఆయుర్వేద నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల ప్రకారం.. అరటిపండ్లు తినడం వల్ల జలుబు ఎక్కువ అవుతుందని వైద్య శాస్త్రంలో ఎలాంటి ఆధారాలూ లేవు. దగ్గు లేదా కఫ సమస్య ఉన్నవారికి అరటిపండ్లు తింటే కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపించవచ్చు. కానీ అరటిపండ్లు దగ్గు లేదా జలుబును నేరుగా ఎక్కువ ప్రభావితం చేయవు. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లు కఫాన్ని పెంచే స్వభావం కలిగి ఉంటాయి. అందుకే శీతాకాలంలో లేదా జలుబు సమస్య ఉన్నప్పుడు అరటిపండ్లు తినకూడదని సూచిస్తారు. జలుబు స్వభావం ఎక్కువగా ఉన్నవారు అరటిపండ్లు తింటే సమస్య మరింత పెరగవచ్చు. కానీ సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారు అరటిపండ్లు తింటే దగ్గు లేదా జలుబు వస్తుందని చెప్పడం నిజం కాదు. అయితే కఫం లేదా గొంతు సమస్యలు ఉన్నవారు అరటి



పండ్లు తినడంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. దగ్గు, జలుబు లేదా కఫం ఉన్నప్పుడు అరటిపండ్లు తినకపోవడం మంచిది. అరటిపండులోని గుణం వల్ల కఫం పెరిగి గొంతు నొప్పి, దగ్గు తీవ్రత పెరగవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట లేదా చల్లని వాతావరణంలో వీటిని తినకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# పీరియడ్స్ సమయంలో ఏం తినాలో తెలుసా?



పీరియడ్స్ సమయంలో ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం. ఈ సమయంలో శరీరంలో హార్మోన్ల మార్పులు జరుగుతాయి. అందువల్ల తీవ్రమైన కడుపు నొప్పి, అలసట, బలహీనత, చిరాకు వంటి సమస్యలు రావచ్చు. కొంతమందికి తలనొప్పి, వెన్నునొప్పి కూడా ఉంటుంది. అందుకే ఈ రోజుల్లో పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. సరైన ఆహారం తీసుకుంటే నొప్పి తగ్గుతుంది, శరీరానికి శక్తి వస్తుంది.

**తినాల్సిన ఆహార పదార్థాలు..**

పీరియడ్స్ సమయంలో రక్తం కోల్పోతారు కాబట్టి, ఐరన్ ఫుడ్స్ తీసుకోవాలి. ఆకుకూరలు, బీట్‌రూట్, దానిమ్మ, పప్పులు వంటివి రక్తహీనత రాకుండా కాపాడతాయి.

అలాగే.. కాల్షియం, మెగ్నీషియం ఉన్న ఆహారం తీసుకోవాలి. పాలు, పెరుగు, బాదం, నువ్వులు.. వంటివి కడుపు నొప్పి తగ్గించడంలో సాయపడతాయి. అంతేకాకుండా అరటిపండ్లు, ఓట్స్ కూడా తీసుకోవడం మంచిది. ఇవి అలసటను తగ్గించి శరీరానికి శక్తినిస్తాయి.

శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా రోజంతా తగినంత నీరు తాగాలి. సూప్‌లు, ఇంట్లో తయారుచేసిన తేలికపాటి ఆహారం తీసుకోవాలి.

తినకూడని ఆహార పదార్థాలు..

ఎక్కువ ఉప్పు ఉన్న ఆహారం

వేయించిన, కారంగా ఉండే పదార్థాలు

ఎక్కువ చక్కెర ఉన్న పదార్థాలు

ప్యాకెట్ స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఆహారం

అదే పనిగా కాఫీ, టీ తాగకూడదు. శీతల పానీయాలు తీసుకోకూడదు.


పీరియడ్స్ సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. పోషకాహారం తింటే నొప్పి తగ్గి, శరీరం బలంగా ఉంటుంది.

# జ్ఞాన దంతాలు తొలగిస్తే చూపు తగ్గుతుందా? నిపుణులు ఏమంటున్నారంటే.?

ఒక వ్యక్తికి సాధారణంగా 32 దంతాలు ఉంటాయి. అయితే 20 సంవత్సరాల వయసు తర్వాత చివరగా వచ్చే 4 దంతాలను జ్ఞాన దంతాలు అంటారు. ఇవి పై, కింది దవడల వెనుక భాగంలో పెరుగుతాయి. జ్ఞాన దంతాలు వచ్చినప్పుడు అవి నొప్పిగా ఉండటంతో చాలా మంది వీటిని తీయించుకుంటుంటారు. అయితే.. జ్ఞాన దంతాలను తొలగించుకోవడం మంచిదేనా? ఈ ప్రభావం కళ్లపై ఏమైనా పడుతుందా? అనే విషయంపై నిపుణులు ఏమంటున్నారో చూద్దాం..చిన్న వయసులో దవడ పరిమాణం చిన్నదిగా ఉంటుంది. పెద్దయ్యాక దవడ కొంచెం పెరిగినా, కొందరికి జ్ఞాన దంతాలు రావడానికి సరిపడా స్థలం ఉండదు. అందువల్ల దంతాలు సరిగా బయటకు రాక, ఒత్తిడి పెరిగి నొప్పి కలుగుతుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ కూడా అవుతుంది.

**కళ్లపై ప్రభావం పడుతుందా?**

చాలామంది జ్ఞాన దంతాలు తీసేస్తే కళ్లు దెబ్బతింటాయని, చూపు తగ్గుతుందని భయపడుతుంటారు. కానీ అది నిజం కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్ఞాన దంతాలు నోటి వెనుక భాగంలో ఉంటాయి. అవి కళ్లు లేదా కంటి నరాలకు దగ్గరగా ఉండవు. దంతాన్ని తీసే సమయంలో పన్నుతో పాటు చుట్టుపక్కల కణజాలాన్ని మాత్రమే తొలగిస్తారు. కాబట్టి కళ్లు, మెదడు లేదా చూపుపై ఎలాంటి ప్రభావం ఉండదు.



**జ్ఞాన దంతాలు తీసేయడం మంచిదేనా?**

జ్ఞాన దంతాలు నొప్పి, ఇన్ఫెక్షన్, లేదా వక్క దంతాలకు ఇబ్బంది కలిగిస్తుంటే వాటిని తీయించుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దవడలో తగినంత స్థలం లేకపోవడం వల్ల ఇవి సరిగ్గా పెరగక, దంత క్షయం, చిగుళ్ల వ్యాధికి దారితీస్తాయి. నొప్పి లేకుండా.. సరైన స్థితిలో ఉంటూ, శుభ్రం చేసుకోవడానికి వీలుగా ఉంటే తీయాల్సిన అవసరం లేదు. జ్ఞాన దంతాలను తొలగించడం సురక్షితమైన ప్రక్రియ. ఇది కళ్లకు లేదా చూపునకు ఎలాంటి హాని కలిగించదు. కాబట్టి అవసరమైతే భయపడకుండా డెంటిస్ట్ సలహా తీసుకోవాలి.



# పాక్ క్రికెట్‌లో పెను మార్పులు.. షాహీన్ అఫ్రిది, నసీమ్‌లపై వేటు!




స్పోర్ట్స్ డెస్క్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మరికొద్ది రోజుల్లో వెళ్లనున్న వెస్టిండీస్ పర్యటన విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంది. జులైలో విండీస్‌తో జరగబోయే రెండు టెస్టుల సిరీస్ కోసం పాక్ సెలెక్టర్లు జట్టు పేస్ విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశారు. స్టార్ బౌలర్లు షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా, హసన్ అలీలతో పాటు సీనియర్ స్పిన్నర్ నౌమాన్ అలీపై వేటు వేశారు. రెండు నెలల క్రితం బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో పాక్ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో సెలెక్షన్ కమిటీ ఈ కఠిన నిర్ణయం తీసుకుందని సమాచారం.సీనియర్ సెలెక్టర్ ఆకిబ్ జావేద్ ప్రతిపాదించిన 17 మంది సభ్యులతో కూడిన ప్రాథమిక జట్టుకు పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పాక్ క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా ఎలాంటి నిర్ణయాలైనా తీసుకోవచ్చని నఖ్వీ సెలెక్టర్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతున్న పాక్ జట్టులో సీనియర్ పేసర్లు మహ్మద్ అబ్బాస్, మహ్మద్ అలీ మళ్లీ పునరాగమనం చేశారు. వీరితో పాటు ఖుర్రమ్ షెహజాద్, యువ ఆల్‌రౌండర్ ఆమిర్ జమాల్ పేస్ దళంలో చేరనున్నారు. కాగా, జట్టు నుంచి తప్పించిన నసీమ్ షా తమ్ముడు, 20 ఏళ్ల అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉబైద్ షాకు సెలెక్టర్లు తొలిసారి జాతీయ జట్టులో అవకాశం కల్పించడం విశేషం.షాహీన్, నసీమ్ వంటి బౌలర్లు వైట్ బాల్ క్రికెట్‌కే పరిమితమైతే బాగుంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. పాక్ జట్టు జూలై 25 నుంచి ట్రినిడాడ్‌లోని బ్రెయిన్ లారా క్రికెట్ అకాడమీలో వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడనుంది. ఆ తర్వాత ఆగస్టు 2 నుంచి పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో రెండో టెస్ట్ ప్రారంభమవుతుంది. ఈ విండీస్ పర్యటన ముగిసిన వెంటనే పాకిస్థాన్ జట్టు ఇంగ్లండ్‌తో మూడు టెస్టుల సిరీస్ కోసం బయలుదేరుతుంది. దీనికి సంబంధించి కూడా ఈ వారంలోనే పీసీబీ అధికారికంగా తుది జట్టును ప్రకటించనుంది.

# రిటైర్‌మెంట్ గురించి నన్నెవరూ ఒత్తిడి చేయలేదు.. స్టోక్స్ క్లారిటీ




ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ బెన్ సోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు అతడి కెరీర్‌లో చివరిదని వెల్లడించాడు. అయితే స్టోక్స్ అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకోవడంపై అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నైట్‌క్లబ్ వివాదం నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు రిటైర్‌మెంట్ ప్రకటించాలని స్టోక్స్‌పై ఒత్తిడి తెచ్చిందని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో ఆ వార్తలపై స్టోక్స్ స్పందించాడు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని.. ఎవరూ తనను రిటైర్‌మెంట్ ఇవ్వాలని బలవంతం చేయలేదని స్టోక్స్ స్పష్టం చేశాడు.'ఈ నిర్ణయం నేను ఒక్కసారిగా తీసుకున్నది కాదు. గతేడాది ఆస్ట్రేలియాలో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ 4-1 తేడతో ఓడింది. అప్పటి నుంచే మానసికంగా ఒత్తిడికి గురయ్యాను. తిరిగి కోలుకోవడానికి ఎంతో ప్రయత్నించా. కానీ ఫలితం రాలేదు. నన్ను నేను పూర్తిగా అలసిపోయేలా చేసుకున్నా. నైట్‌క్లబ్ వివాదం నాపై ప్రభావం చూపింది. డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చున్న సమయంలో నేను మానసికంగా ఎంతగా అలసిపోయానో అర్థమైంది. నా జీవితంలో ఇలాంటి పరిస్థితులు కొత్తేమీ కాదు. కానీ గత రెండు వారాలు చాలా కఠినంగా గడిచాయి' అని స్టోక్స్ వెల్లడించాడు.

**జట్టుకు మేలు జరుగుతుంది..**

నైట్‌క్లబ్ వివాదం తర్వాత న్యూజిలాండ్‌తో రెండో టెస్టుకు స్టోక్స్‌పై వేటు పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అతడు కౌంటీ జట్టు దర్హమ్ తరఫున ఆడాడు. 'అక్కడ క్రికెట్‌ను ఆస్వాదించగలిగాను. కానీ అంతర్జాతీయ స్థాయికి తిరిగి వచ్చిన తర్వాత ఆ అనుభూతిని పొందలేకపోయాను. అయితే నా రిటైర్‌మెంట్ నిర్ణయంలో కొంత నా స్వార్థం కూడా ఉంది. భవిష్యత్తులో జట్టుకు ఇది మేలు చేస్తుందని ఆశిస్తున్నా. నా జీవితంలో ఎంతో ఇచ్చిన క్రికెట్‌పై ప్రేమ కోల్పోకుండా ఉండాలంటే రిటైర్‌మెంట్ ఇచ్చేందుకు ఇదే సరైన సమయమని భావించా' అని స్టోక్స్ తెలిపాడు.

# వెనెజువెలా భూకంపాలు: కుటుంబాన్ని కోల్పోయిన అర్జెంటీనా ఫుట్‌బాలర్

వెనెజువెలాలో ఇటీవల సంభవించిన భూకంపాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. రెండు రోజుల క్రితం వెనెజువెలా ఫుట్‌బాల్ ఆటగాడు హెక్టర్ బెల్లో భార్య.. తన కుమార్తెను కాపాడుతూ మరణించిన సంగతి తెలిసిందే. తాజాగా అర్జెంటీనా ఫుట్‌బాలర్ లుకాస్ ట్రెజో కుటుంబం ఈ విపత్తులో ప్రాణాలు కోల్పోయింది. భవనం కూలిపోవడంతో భార్య, ఇద్దరు పిల్లలు శిథిలాల కిందే నలిగిపోయారు. కాగా వీరి మరణాన్ని ఫుట్‌బాల్ క్లబ్ 'డిపోర్టివో లా గువేరా' ధ్రువీకరించింది.ఈ భూకంపం ధాటికి వెనెజువెలాలోని యారకూ ప్రాంతంలో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. లుకాస్ కుటుంబం ఉన్న భవనం కూడా కూలడంతో అతడి భార్య యానినా మారనెల్లా, ఇద్దరు పిల్లలు శిథిలాల కిందే చిక్కుకున్నారు. వారిని గుర్తించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. ఆ ముగ్గురు శిథిలాల కిందే ప్రాణాలు విడిచారు. అప్పుడు ఫుట్‌బాల్ ఆటగాడు ట్రెజో తన టీమ్‌తో వేరే ప్రాంతంలో ఉండటంతో ప్రాణాలతో బయటపడగలిగాడు. భూకంపం తర్వాత తన భార్య, పిల్లలు గల్లంతయ్యారన్న వార్త విని షాక్‌కు గురైన ట్రెజో.. ఘటనా స్థలానికి వచ్చి తన కుటుంబం కోసం శిథిలాలను తొలగిస్తూ వెతకడం ప్రారంభించాడు. కానీ అప్పటికే ముగ్గురు ప్రాణాలు విడిచారు.దీనికి ముందు



ట్రెజో.. తన కుటుంబం ఆచూకీ కోసం సోషల్ మీడియాలో భావోద్వేగంగా పోస్ట్ పెట్టాడు. 'భూకంపం ధాటికి మా అపార్ట్‌మెంట్ కూలిపోయింది. నా కుటుంబం గురించి ఎలాంటి సమాచారం లేదు. దయచేసి అందరూ ప్రార్థించండి' అంటూ అతడు చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అయింది. ఈ జంట భూకంపాల వల్ల 60 లక్షల మందికిపైగా ప్రభావితమయ్యారు. ఇప్పటివరకు 1400 పైగా మృతదేహాలను గుర్తించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. గల్లంతయినవారి సంఖ్య వేలల్లోనే ఉందని ఐరాస అంచనా వేసింది. వారిని ప్రాణాలతో రక్షించేందుకు తొలి 72 గంటలే కీలకం. ఇప్పటికే ఆ సమయం కూడా గడిచిపోవడంతో తమ వారి కోసం ఎదురుచూస్తోన్న కుటుంబాల ఆశలు సన్నగిల్లుతున్నాయి.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీపై సెలెక్టర్లదే తుది నిర్ణయం
## టీమిండియా హెడ్ కోచ్



స్పోర్ట్స్ డెస్క్: ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా ప్రయాణం మరోసారి గ్రూప్ దశలోనే ముగిసింది. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాతో జరిగిన కీలక పోరులో భారత్ ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. భారత్ నిర్దేశించిన 170 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆసీస్ బ్యాటర్లు ఎల్లీస్ పెర్రీ, యాష్లే గార్డనర్ అద్భుత శతక భాగస్వామ్యంతో ఛేదించి రికార్డు సృష్టించారు. ఈ వరుస పరాజయాల నేపథ్యంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీపై విమర్శలు వస్తున్నప్పటికీ టీమిండియా ప్రధాన కోచ్ అమోల్ ముజుందార్, మాజీ క్రీడాకారిణి అంజుమ్ చోప్రా ఆమెకు పూర్తి మద్దతుగా నిలిచారు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కోచ్ ముజుందార్ మాట్లాడుతూ.. హర్మన్‌ప్రీత్ భారత జట్టు సారథిగా కొనసాగాలనేదే తన అభిమతమని స్పష్టం చేశాడు. అయితే, నాయకత్వ మార్పుపై తుది నిర్ణయం సెలెక్టర్లదేనని పేర్కొన్నాడు. హర్మన్‌ప్రీత్ కెప్టెన్‌గా కొనసాగుతుందని మీరు భావిస్తున్నారా? అని మీడియా ప్రశ్నించగా.. అవును, అయితే కెప్టెన్‌ను నిర్ణయించాల్సింది సెలెక్టర్లేనని ముజుందార్ బదులిచ్చాడు.మరోవైపు మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా కూడా హర్మన్‌కే ఓటేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత జట్టును నడిపించడానికి ఆమె కంటే మెరుగైన ప్రత్యామ్నాయం లేదని అభిప్రాయపడ్డింది. డబ్ల్యూపీఎల్ (చిఖఒ)లో చూపించే దూకుడును అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మన టాప్ ఆర్డర్ ప్రదర్శించలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేసింది. భయపడకుండా ఆడే భిన్నమైన విధానాన్ని అలవర్చుకోవాలని, కనీసం 180 పరుగులను లక్ష్యంగా పెట్టుకుని ఆడగలిగే బ్యాటర్లను గుర్తించడంపై ఇకనైనా దృష్టి పెట్టాలని అంజుమ్ చోప్రా సూచించింది.


# వైభవ్ సూర్యవంశీని ఆడించకపోవడం సరైన నిర్ణయమే: అంబటి రాయుడు



స్పోర్ట్స్ డెస్క్: ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా సంచలనం వైభవ్ సూర్యవంశీని తుది జట్టులోకి తీసుకోని విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై సోషల్ మీడియాలో అభిమానులతో పాటు కొందరు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొడుతూ అత్యంత పిన్న వయసులో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసే అవకాశాన్ని మేనేజ్‌మెంట్ కావాలనే అడ్డుకుందని విమర్శిస్తున్నారు. అయితే, ఈ వ్యవహారంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కొత్త వాదనను తెరపైకి తెచ్చాడు. మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం పూర్తిగా సరైనదేనని అతడు సమర్థించాడు.ఓ స్పోర్ట్స్ ఛానల్ నిర్వహించిన మీడియా సమావేశంలో వైభవ్ అంశంపై రాయుడు స్పందించాడు. ఐపీఎల్ 2026లో అద్భుతంగా రాణించిన సూర్యవంశీ నేరుగా మైదానంలోకి దిగడం కంటే, అంతర్జాతీయ మ్యాచ్‌ల ఒత్తిడిని అర్థం చేసుకోవడం ముఖ్యమని రాయుడు పేర్కొన్నాడు. 'టీమిండియా మేనేజ్‌మెంట్ సరైన నిర్ణయమే తీసుకుంది. డ్రెస్సింగ్ రూమ్‌లో గడపడం, అక్కడి వాతావరణాన్ని, వ్యూహాలను నిశితంగా గమనించడం అనేది వైభవ్‌కు నేర్చుకునే ప్రక్రియ జట్టులో సీనియర్లు, ఇదివరకు ప్రపంచకప్ గెలిచిన అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ వంటి ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వడం న్యాయం' అని రాయుడు వెల్లడించాడు.'ప్రస్తుతానికి వైభవ్ తన సహజ సిద్ధమైన ఆటను మార్చుకోకుండా, డగౌట్‌లో కూర్చుని సీనియర్ల నుంచి అనుభవాన్ని నేర్చుకోవాలి. భవిష్యత్తులో అతనికి అవకాశం వచ్చినప్పుడు మరింత అనుభవంతో బరిలోకి దిగుతాడు' అని రాయుడు విశ్లేషించాడు. అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్కాటే కూడా రాయుడు వ్యాఖ్యలను బలపరుస్తూ, సూర్యవంశీ ప్రతిభావంతుడే అయినప్పటికీ నూతన ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే క్రమంలో ఒక పద్ధతిని అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నాడు.

# అరంగేట్రానికి వైభవ్ సిద్ధంగా ఉన్నాడు.. కానీ!: భారత అసిస్టెంట్ కోచ్

భారత్‌పై ఐర్లాండ్ 2-0 తేడాతో సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. అయితే యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు కల్పించకపోవడంపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డిస్కటే ఈ విషయంపై స్పందించాడు. అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రానికి వైభవ్ పూర్తిగా సిద్ధంగా ఉన్నాడని స్పష్టం చేశాడు. కానీ ఇతర ప్లేయర్ల మాదిరిగానే అతడు కూడా ఎంపిక ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని తెలిపాడు. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ర్యాన్ మాట్లాడాడు.'వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. అయితే టీ20 ప్రపంచ కప్ 2026 గెలిచిన జట్టులో కీలక పాత్ర పోషించిన సంజు శాంసన్ వంటి ప్లేయర్ల గురించి కూడా మేము ఆలోచించాల్సి ఉంది. వారిపై నమ్మకం ఉంచి వరుస అవకాశాలు ఇవ్వాలనేదే మా ఆలోచన. అందుకే వైభవ్‌ను ఐర్లాండ్ సిరీస్‌లో ఆడించలేదు. వైభవ్ ఆటను చూడాలని మేమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. కానీ అతడు కూడా మిగతా ఆటగాళ్ల మాదిరిగానే అదే



ప్రక్రియలో ముందుకు రావాల్సి ఉంటుంది. సరైన సమయంలో అతడికి తుది జట్టులో చోటు దక్కుతుంది. వైభవ్‌కు గొప్ప భవిష్యత్తు ఉంది' అని ర్యాన్ వెల్లడించాడు.జులై 1 నుంచి భారత జట్టు ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ఆడనుంది. ఈ పర్యటనలో వైభవ్ అరంగేట్రం చేస్తే.. 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమిస్తూ, భారత్ తరఫున అత్యంత పిన్న వయసులో అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన క్రికెటర్‌గా కొత్త చరిత్ర సృష్టించనున్నాడు.

# సినిమా

## "కళ్యాణం కమనీయం జీవితం" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్

వివిఫై మీడియా ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై, ఖాన్ దురాని, సాహితి అవంచ హీరోయిన్ గా రవి లోకిరెడ్డి డైరెక్షన్ లో పైలా ప్రసాద్ రావు కిషోర్ గుండాల సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం కళ్యాణం కమనీయం జీవితం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని త్వరలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాజవంశీ రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ: టైటిల్ చాలా బాగుంది. రాజవంశీ టైటిల్ గురించి చెప్పగానే చాలా ఇంప్రెస్ అయ్యాను. ప్రొడ్యూసర్స్ మంచి ప్రయత్నం చేశారు .డైరెక్టర్ విజన్ పోస్టర్ ద్వారా తెలుస్తుంది. హీరో హీరోయిన్ లకు సినిమా టీమ్ కు అల్ ది బెస్ట్ అని అన్నారు

నిర్మాత పైలా ప్రసాద్ రావు మాట్లాడుతూ : విజయేంద్ర ప్రసాద్ గారు అడగగానే మా పోస్టర్ లాంచ్ చేయడం ఆనందంగా వుంది ఆయనకు నా కృతజ్ఞతలు. డైరెక్టర్ కథ చెప్పగానే తప్పకుండా ఈ సినిమా చేయాలి అనిపించింది. దర్శకుడు చెప్పిన విధంగా సినిమా తీశాడు సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది అని అన్నారు

మరో నిర్మాత కిషోర్ గుండాల మాట్లాడుతూ పాన్ వరల్డ్ స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్ గారు పోస్టర్ ను ఆవిష్కరించి టీమ్ కు బ్లెస్సింగ్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది మంచి కథ, కథనాలతో సినిమాని తెరకెక్కించాము త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాము అన్నారు

దర్శకుడు రవి లోకిరెడ్డి మాట్లాడుతూ: విజయేంద్ర ప్రసాద్ గారు మా పోస్టర్ ని




ఆవిష్కరించడంతో నే మా సినిమా సక్సెస్ అయినంత ఆనందంగా వుంది. నిర్మాతలు నా కథను నమ్మి నాకు అవకాశం ఇచ్చారు వారి కృతజ్ఞతలు. ప్రేమ సస్పెన్స్ కలయికతో ఒక ఉత్కంఠ భరితంగా సినిమా వుంటుంది.అలాగే మా టీమ్ అంతా కలిసి ఒక మంచి ప్రయత్నం చేసాము ప్రేక్షకులు ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అన్నారు

నటీనటులు : ఖాన్ దురాని, సాహితీ అవంచ , ఉదయ్ పులిమి, విషిక, సత్యానంద్ లంక, కాకినాడ నాని, ధనలక్ష్మి బల్ల తదితరులు

## కలెక్షన్లు రాబడుతున్న మా ఇంటి బంగారం

### ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లు




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రదర్శన కనబరుస్తుంది. విడుదలైన తొలి వారంలోనే ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'మా ఇంటి బంగారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. భారతదేశంలో రూ.33.20 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేయగా, దేశీయ గ్రాస్ వసూళ్లు రూ.38.36 కోట్లకు చేరుకున్నాయి.విడుదలైన ఆరో రోజున కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్ర జోరు కొనసాగుతోంది. విదేశీ మార్కెట్లలో కూడా ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటివరకు ఓవర్సీస్‌లో ఈ చిత్రం రూ.17.35 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేసినట్లు ట్రేడ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఆరో రోజున ఒక్క రోజులోనే విదేశీ మార్కెట్ల నుంచి రూ.కోటికి పైగా వసూళ్లు రావడం విశేషం. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే మార్కెట్లలో సినిమాకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలం తర్వాత సమంత ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా యాక్షన్, ఫ్యామిలీ, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, శ్రీముఖి, శ్రీలక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజుషా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్




అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

## నాగబంధం' మూవీలో ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ చేశాను : హీరోయిన్ నభా నటేష్

విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'నాగబంధం ? ది సీక్రెట్ ట్రెజర్'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాన్నీ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నభా నటేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



నాగబంధంలో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?

-ఇప్పటివరకు ఇలాంటి పాత్ర నేను చేయలేదు. ఇందులో నేను పార్వతి పాత్రలో కనిపిస్తాను. తను ఒక వేద విద్యార్థిని. తన పాత్ర ఎమోషనల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. తన కుటుంబం కోసం, ప్రేమ కోసం ఎంతవరకైనా నిలబడే వ్యక్తిత్వం ఆమెది. కథలో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. పార్వతి తీసుకునే ప్రతి నిర్ణయం కథపై ప్రభావం చూపుతుంది. నా పాత్ర చూసి ప్రేక్షకులు తప్పకుండా సర్ప్రైజ్ అవుతారు.

ఇందులో చాలా గ్రాండ్‌గా చిత్రీకరించిన డాన్స్ నంబర్ ఉంది కదా... దాని గురించి చెప్పండి?

-ఆ పాట చేయడం నిజంగా అద్భుతమైన అనుభవం. దాదాపు 5,000 మంది డ్యాన్సర్లతో ఆ పాటను గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అందులో క్లాసికల్ డాన్స్ కూడా ఉంటుంది. నిజంగా ఆ పాట బిగ్ స్క్రీన్‌పై అద్భుతంగా కనిపిస్తుంది. అలాంటి పాటను నేను ఇప్పటివరకు చేయలేదు. అది నాకు చాలా కొత్త అనుభవం.

-టెక్నికల్‌గా కూడా అంత పెద్ద కాన్వాస్‌పై ఆ పాటను చిత్రీకరించడం ఒక ఛాలెంజ్. అది కేవలం డాన్స్ సాంగ్ మాత్రమే కాదు... అందులో భక్తి భావం కూడా కనిపించాలని దర్శకుడు, కొరియోగ్రాఫర్‌కు ముందుగానే సూచించారు. ఆ పాట కోసం వేసిన సెట్ నిజంగా ఒక పండుగ వాతావరణాన్ని గుర్తు చేస్తుంది. బృందావనంలో గోపికలంతా కలిసి ఆనందంగా వేడుక చేసుకుంటే ఎలా ఉంటుందో, ఆ సెట్లో పాట చిత్రీకరణ సమయంలో కూడా అలాంటి అనుభూతే కలిగింది. ఆర్ట్ డైరెక్షన్ అద్భుతంగా జరిగింది.

-ఈ సినిమా కోసం నిర్మించిన అనంత పద్మనాభస్వామి ఆలయ సెట్ నిజంగా ఆలయంలోకి వెళ్లిన అనుభూతిని కలిగిస్తుంది. ఆ సెట్‌ను చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. ప్రేక్షకులను కూడా ఆ విజువల్స్ తప్పకుండా మెస్మరైజ్ చేస్తాయి.

డైరెక్టర్ అభిషేక్ నామా గారి గురించి?

-అభిషేక్ గారికి చాలా క్లియర్ విజన్ ఉంది. ఆయన ఈ కథను చాలా అద్భుతంగా ఊహించుకున్నారు. ప్రతి విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైల్... ప్రతి చిన్న విషయాన్ని కూడా చాలా డీటెయిల్‌గా డిజైన్ చేశారు.

-అభిషేక్ గారు కథ చెప్పినప్పుడే నేను మెస్మరైజ్ అయ్యాను. ఆయన ప్రతి సీన్‌కు స్టోరీబోర్డ్ సిద్ధం చేసుకున్నారు. ప్రతి పాత్ర యాక్షన్, రియాక్షన్‌లను ముందుగానే స్కెచ్ చేసి రెడీ చేశారు. ఆయన చేసిన ప్రీ-ప్రొడక్షన్ వర్క్ అద్భుతం.షూటింగ్‌లో కూడా ప్రతి సన్నివేశాన్ని ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. ఆయన విజన్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. నేను కూడా ప్రేక్షకుల్లాగే ఈ సినిమాను చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

-ఈ సినిమాలో నా పాత్ర కోసం రెడీ అవ్వడానికి దాదాపు రెండు గంటలు పట్టేది. ప్రతి కాస్ట్యూమ్ విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకున్నారు. ఈ షూటింగ్‌ను నేను చాలా ఎంజాయ్ చేశాను. ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం చాలా అరుదుగా వస్తుంది.

-ఈ సినిమా కోసం దాదాపు పది భారీ సెట్లు వేశారు. ప్రతి సెట్ ఒకదానికొకటి భిన్నంగా ఉంటుంది. ఇలాంటి భారీ చిత్రంలో నటించడం ఒక నటిగా నాకు గొప్ప అనుభవం. నాగబంధంలో 'నమోరే' పాటతో పాటు మరో జానపద గీతం కూడా చేశాను. ఈరెండు పాటలు కూడా విజువల్‌గా చాలా గ్రాండ్‌గా ఉంటాయి.

-అనంత పద్మనాభస్వామి ఆలయ సెట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు మేమంతా చాలా నియమనిష్టలతో పని చేశాం. పూర్తిగా శాకాహారులుగా ఉన్నాం. అలాగే అక్కడ ఒక అర్చకుడిని నియమించి ప్రతిరోజూ పూజలు చేసిన తర్వాతే షూటింగ్ ప్రారంభించేవాళ్లం.

ఇందులో మీ పాత్రలో రొమాన్స్ కూడా ఉంటుందా?

-రొమాన్స్ ఉంటుంది. అయితే దానికంటే చాలా ముఖ్యమైన అంశాలు నా పాత్రలో ఉంటాయి. అవే కథకు కీలక మలుపు తీసుకొస్తాయి. ప్రేక్షకులు తప్పకుండా సర్ప్రైజ్ అవుతారు. కథకు బలం చేకూర్చే పాత్రలో కనిపిస్తాను. ఇప్పటివరకు నేను చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నమైన పాత్ర ఇది. ఈ పాత్ర చేసినందుకు చాలా గర్వపడుతున్నాను.

నిర్మాతల గురించి?

తొలి సినిమానే అయినప్పటికీ కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో దాదాపు రూ.110 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రతి విషయంలో రాజీ పడకుండా, కంటెంట్‌కు తగ్గట్టుగా సినిమాను తీర్చిదిద్దారు.

ప్రమోషన్స్ కూడా చాలా వినూత్నంగా చేశారు. అనంత పద్మనాభస్వామి రథయాత్ర అనే ఆలోచన చాలా ప్రత్యేకంగా ఉంది. వేలాది మంది భక్తులు ఆ యాత్రలో పాల్గొంటున్నారు. అక్కడ వస్తున్న స్పందన అద్భుతంగా ఉంది. తొలి సినిమానే అయినప్పటికీ ఇంత గ్రాండ్‌గా నిర్మించి, ప్రచారం చేయడం మామూలు విషయం కాదు.

-ఈ సినిమాలోని వీఎఫ్ఎక్స్ వర్క్ చాలా కొత్త రియల్ గా అనిపిస్తుంది. ఇప్పటికే అందరూ వీఎఫ్ఎక్స్‌ను ప్రశంసిస్తున్నారు. నిజంగా అద్భుతమైన ఔట్‌పుట్ వచ్చింది.

విరాట్ కర్ణ గారి గురించి?

-విరాట్ కర్ణ చాలా ప్యాషన్, డెడికేషన్ ఉన్న నటుడు. ఇది ఆయన రెండో సినిమా అని అనిపించదు. ఎంతో అనుభవం ఉన్న నటుడిలా నటించారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆయన పడిన కష్టం తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విరాట్‌తో కలిసి నటించడం చాలా మంచి అనుభవం.

డీవోపీ సౌందర్ రాజన్ గారి గురించి?

సౌందర్ రాజన్ గారు చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు. నిజంగా ప్రేక్షకులు విజువల్స్ చూసి ఆశ్చర్యపోతారు. ప్రతి ఫ్రేమ్ కూడా మెస్మరైజ్ చేసేలా ఉంటుంది.

'ఇస్మార్ట్ శంకర్' తర్వాత మీరు అంత వేగంగా సినిమాలు చేయకపోవడానికి కారణం?

-నాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దాని వల్ల భుజానికి గాయం అయింది. ఆ కారణంగా దాదాపు ఏడాదిన్నర పాటు బ్రేక్ తీసుకున్నాను. ఫిజికల్‌గా, మెంటల్‌గా పూర్తిగా స్ట్రాంగ్‌గా ఉన్నప్పుడే సినిమాలు చేయాలి. స్క్రీన్‌పై ఎనర్జీతో కనిపించినప్పుడే పాత్రకు న్యాయం చేయగలనని భావిస్తాను. అందుకే పూర్తిగా కోలుకున్న తర్వాతే మళ్లీ నటించడం ప్రారంభించాను.

'నాగబంధం' షూటింగ్ అనుభవం?

-నాగబంధం చాలా భారీ స్థాయి సినిమా. ప్రతిరోజూ షూటింగ్‌లో దాదాపు 200 మంది ఉండేవారు. ప్రతి షెడ్యూల్‌కు సినిమా స్కేల్ మరింత పెరుగుతూ వెళ్లింది. ఈ సినిమాతో టీమ్ వర్క్ ఉంటే ఏదైనా సాధించవచ్చని నేను నేర్చుకున్నాను.

స్వయంభూలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు కదా?

-అవునండి. ఇలాంటి రెండు భారీ చిత్రాల్లో నటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ రెండు కూడా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు చూడదగ్గ సినిమాలు. అలాంటి రెండు చిత్రాల్లో భాగమైనందుకు చాలా గర్వంగా ఉంది. ఒక నటిగా నాకు చాలా సంతృప్తిగా ఉంది.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com